ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
నవంబరు 28, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-

ఎయిర్‌పోర్టుకు హై స్పీడ్ మెట్రో

9న సీఎం కేసీఆర్ శంకుస్థాపన 2లో

ఆర్గాన్ డోనర్ కుటుంబాలకు డబుల్ బెడ్రూం స్కీంలో ప్రాధాన్యత

::: మంత్రి హరీశ్ రావు 2లో

ఉద్యమకారుడని అధికారమిస్తే.. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసిండు

వైఎస్సార్టీపీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల 2లో

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఐటీ దాడులుండవ్

ఎవరు ఎంతైనా సంపాదించుకోవచ్చు: మంత్రి మల్లారెడ్డి

స్వచ్ఛందంగా ట్యాక్స్ కట్టేలా రూల్స్ తెస్తం

దాడులకు భయపడ.. తన వెనుక కేసీఆర్ ఉన్నరని వెల్లడి

గజ్వేల్ : బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దేశంలో ఐటీ దాడులు ఉండవని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఎంతైనా సంపాదించుకోవచ్చునని చెప్పారు. సంపాదించుకునేటోళ్లు స్వచ్ఛందంగా ట్యాక్స్ కట్టే విధంగా సీఎం కేసీఆర్ రూల్స్ తెస్తారని తెలిపారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ బహిలంపూర్ లో మాజీ సర్పంచ్ నేర్లపల్లి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "బీజేపోళ్లు నన్ను దబాయించాలని ఐదారు వందల మంది పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బందిని పెట్టి 56 ఐటీ బృందాలతో రెయిడ్స్ చేసిన్రు. కానీ నా వెనుక సీఎం కేసీఆర్ ఉన్నంత వరకు నేనెవరికీ భయపడ. 2024లో మా కేసీఆర్ ?ఆధ్వర్యంలో తప్పకుండా ప్రభుత్వం వస్తది. అప్పుడు దేశమంతటా ఇన్ కమ్ ట్యాక్స్ రిలాక్షేషన్ ఇస్తం. ప్రతి ఒక్కరూ ఎంతైనా సంపాదించుకోవచ్చు. ఇట్ల రెయిడ్లు గియిడ్లు ఏమీ చెయ్యం. వాళ్ల ఇష్టం తోటి వలంటరీగా ట్యాక్సులు కట్టుకునేలా కేసీఆర్ రూల్స్ తెస్తడు" అని అన్నారు. ప్రపంచంలో ఏడికెళ్లినా తన కాలేజీల్లో చదువుకున్నోళ్లు కన్పిస్తరని.. వరల్డ్ క్లాస్ ఇంజినీర్లు, డాక్టర్లను తాను తయారు చేశానన్నారు. "ఐటీవోళ్లు.. నీతాన అంతా దొంగ పైస ఉన్నది.. బ్లాక్?మనీ ఉన్నది.. నువ్వన్నీ డొనేషన్లు తీసుకుంటున్నవు అని అంటున్నరు. సంవత్సరానికి 50 వేల మంది విద్యార్థులు హాస్టల్, కాలేజీ, ట్రాన్స్ పోర్టు.. ఇలా ఎన్నో ఫీజులు కడుతరు. ఇవన్నీ దొంగ పైసలా? రైతులు కట్టేవి దొంగ పైసలా?" అని ప్రశ్నించారు.

నేనే స్వయంగా వచ్చి పనులను పరిశీలిస్తా

- సేవల్లో నాణ్యత పెరగాలి
- ఆఫీసర్లు మూస ధోరణి వీడాలి
- సృజనాత్మకంగా ఆలోచించాలి
- సమష్టి కృషితోనే సత్ఫలితాలు
- తెలంగాణలో అన్ని వర్గాలు ఆర్థికంగా బలోపేతం కావాలి
- నిజామాబాద్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలి
- మున్సిపల్ శాఖ, నిజామాబాద్ కార్పొరేషన్‌పై సమీక్షలో సీఎం

హైదరాబాద్, నవంబర్ 27 : ప్రభుత్వ యంత్రాంగం సమష్టి తత్వం, సమన్వయంతో పనిచేయడం ద్వారా సాధించే ఫలితాలు సామాజికాభివృద్ధిని వేగవంతం చేస్తాయని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి సమష్టి కృషికి నిదర్శనంగా నిలుస్తున్నదని తెలిపారు. స్వరాష్ట్రంలో ఒకొక రంగాన్ని తీర్చిదిదుకొంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఫలితాలు రాబట్టడంలో ప్రభుత్వ ఉద్యోగుల కృషి మరువలేనిదని పేర్కొన్నారు. సాధించినదానికి సంతృప్తి చెంది ఆగిపోకుండా ఇంకా గొప్పగా ఆలోచించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ శాఖ చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ ఆదివారం సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్ నగరంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడం, నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అధికార యంత్రాంగం ఏరోజుకారోజు సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే గుణాత్మక ప్రగతి సాధ్యమని అన్నారు. 'రోటీన్‌గా అందరూ పనిచేస్తారు. కానీ, గొప్పగా ఎట్లా పనిచేయాలనేదే ముఖ్యం. నిన్నటికంటే రేపు ఎంత మెరుగ్గా పని చేయగలమని ప్రతిరోజూ ఆలోచించాలి. ఒక పనిని ఎంత శాస్త్రీయంగా ఆలోచించి, రచించి, జీవించి చేస్తున్నం అనేదే ముఖ్యం. అప్పుడే ఉన్నతంగా ఎదగగలం. మూస ధోరణిని, సంప్రదాయ పద్ధతులను వీడి నూతన పద్ధతుల్లో ప్రజా సమస్యలను పరిషరించేందుకు మార్గాలు అన్వేషించాలి. అందుకు ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి' అని అధికారులకు సూచించారు.

తెలంగాణలో అన్ని వర్గాలు బలోపేతం

తెలంగాణలో నేడు అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా బలపడుతున్నారని సీఎం అన్నారు. 'అభివృద్ధి పనులు నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. రాష్ట్రంలో ఆర్థిక వనరులు, సంపదతోపాటే ప్రజావసరాలు కూడా పెరుగుతున్నాయి. అందుకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందించేందుకు అందరం కలిసి పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో కనీస వసతులు లేని పరిస్థితి నుంచి నేడు అన్ని రంగాల్లో గుణాత్మక అభివృద్ధిని తెలంగాణ సాధించింది. వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, విద్య, వైద్యం తదితర మౌలిక రంగాల్లో నాణ్యమైన వసతులు ప్రజల అనుభవంలోకి వచ్చాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ప్రగతి సాధించింది. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగింది. అన్ని వర్గాల ప్రజలు నేడు ఆర్థికంగా బలపడుతున్నారు. ప్రభుత్వాల నుంచి మరింత నాణ్యమైన సేవలు ఆశిస్తున్నారు. నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపైనే ఉన్నది. సౌకర్యాల పెంపుకోసం డిమాండు పెరగటం మన ప్రభుత్వంపై ప్రజలకు పెరిగిన విశ్వాసానికి సూచిక. ఆ విశ్వాసాన్ని నిరంతర శ్రమతో నిలబెట్టుకోవాలి' అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల నుంచి దాదాపు 30 లక్షల మంది తెలంగాణకు వలస వచ్చి బతుకుతున్నారని

(మిగతా 2వ పేజీలో)

బండి సంజయ్ అరెస్ట్

- నిర్మల్ జిల్లా భైంసాకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు
- కాన్వాయ్‌ని చేజ్ చేసి అదుపులోకి.. కరీంనగర్‌కు తరలింపు
- రోడ్డెక్కిన బీజేపీ కార్యకర్తలు.. జగిత్యాలలో టెన్షన్ టెన్షన్
- భైంసా నిషేధిత ప్రాంతమా ఎందుకు వెళ్లకూడదు: బండి సంజయ్

2లో

విలేకరులుగా పని చేయాలని అనుకుంటున్నారా?

ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి, ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు

సంప్రదించండి
ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జీ
9949222450

యాదాద్రి జిల్లాలోని మండల రిపోర్టర్లుగా పని చేయాలనే ఉత్సహవంతులు సంప్రదించండి
గణేష్ సాగర్
యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్
9908710655

రంగారెడ్డి జిల్లా పరిధిలోని మండల విలేకరులుగా పనిచేయుటకు ఉత్సాహం ఉన్నవారు... సంప్రదించండి
సంగిశెట్టి ధనుంజయ్
రంగారెడ్డి జిల్లా రూరల్ స్టాఫ్ రిపోర్టర్
918074058200

రాళ్లు, పెట్రోలు ప్యాకెట్లతో జర్నలిస్టులపై భూకబ్జాదారుల దాడి

- ప్రభుత్వం పట్టాలిచ్చినా, ప్లాట్లలోకి అడుగుపెట్టనివ్వని భూకబ్జా దార్లు
- ఉదయం నుంచి సాయంత్రం వరకు చట్టాన్ని గౌరవిస్తూ వేచి చూసిన జర్నలిస్టు
- జోక్యం చేసుకున్న పోలీసులు... సైటులో స్తంభాలను దింపించేందుకు చర్యలు
- మునగనూరు లో ఉదయం నుంచి మొదలుకొని సాయంత్రం వరకు టెన్షన్ టెన్షన్ వాతావరణం

రంగారెడ్డి, వార్త మిర్రర్ : అబ్దుల్లాపూర్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులోని సర్వేనెంబర్ 38 లో జర్నలిస్టుల కేటాయించిన ప్లాట్లలోకి జర్నలిస్టులనే అడుగుపెట్టనివ్వకుండా భూకబ్జాదారులు అడ్డుకున్నారు.. దాదాపు 85 మంది జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలను మంజూరు చేసింది. అర్హులైన లబ్ధిదారులు తమ సైట్లో మౌలిక వసతుల కల్పన కోసం ఆదివారం కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలు చేశారు. అయితే జర్నలిస్టులను సైట్ లోకి వెళ్లకుండా భూకబ్జాదారులైన నక్క శ్రీనివాస్ గౌడ్ తో పాటు దుబ్బాక చైతన్య గౌడ్, దోమల్పల్లి లక్ష్మాన్ నక్క నవీన్, కుమార్ గౌడ్ రాజు, శివ లతోపాటు మరో 20మంది అడ్డుకున్నారు. జర్నలిస్టులపై రాళ్ల దాడికి దిగారు. పెట్రోల్ ప్యాకెట్లను జర్నలిస్టుల పైకి విసిరి, వారిని అంతమొందించేందుకు

(మిగతా 2వ పేజీలో)

రాళ్లు, పెట్రోలు ప్యాకెట్లతో జర్నలిస్టులపై భూకబ్జాదారుల దాడి

ప్రయత్నించారు. భూ కబ్జాదారులైన శ్రీనివాస్ గౌడ్, ఆయన అనుచరులు విసిరిన రాళ్ల పలువురు జర్నలిస్టులకు రాళ్లు తగిలి గాయాలయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మునగనూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మునగనూరులో ఒకవైపు భూకబ్జా దారులు, మరొకవైపు ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన జర్నలిస్టులతో అసాంతం ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. చివరకు పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను సముదాయించారు. జర్నలిస్టులు తమ కాలనీలో ఏర్పాటు చేయడానికి తీసుకువచ్చిన స్తంభాలను పోలీసులు సైట్ లో దించేందుకు చర్యలు తీసుకోవడంతో, పరిస్థితి అదుపులోకి వచ్చింది.

పట్టాలిచ్చి... లే ఔట్ చేసిన లబ్ధిదారులను అడ్డుకుంటున్న భూకబ్జాదారులు

అబ్దుల్లాపూర్ మెట్టు మండలం తుర్క యంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్ లోని సర్వే నెంబర్ 38లో సుమారుగా 58 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 38/1లోని 8 ఎకరాల భూమి అసైన్డ్ లబ్దిదారులున్నారు. ఈ లబ్ధిదారులు ఇతరులకు క్రయ విక్రయాలు చేయడంతో అట్టి భూమిని రెవెన్యూ శాఖాధికారులు పీవోటీ కింద లాగేసుకున్నారు. ప్రభుత్వ భూ హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్, భూధాన్, సీలింగ్ లాంటి భూములను అమ్మడం, కొనడం నేరం. అయితే ఈ విషయం తెలిసిన వ్యక్తులే చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ భూ కొనుగోలు చేయడమే కాకుండా కేటాయించిన భూమిపై తమకు హక్కులున్నాయని అజమాయిషీ చేస్తున్నారు. వాస్తవానికి 38 సర్వే నెంబర్లోని 4 ఎకరాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన జర్నలిస్టులకు 2008లో అప్పటి ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. అంతేకాకుండా అధికారికంగా లేవుట్ చేసి ఇచ్చింది.

ఎయిర్‌పోర్టుకు హై స్పీడ్ మెట్రో.. 9న సీఎం కేసీఆర్ శంకుస్థాపన

హైదరాబాద్, నవంబర్ 27 : హైదరాబాద్‌లో మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్టు నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. ఈ దశలో మైండ్‌స్పేస్ జంక్షన్ వద్దగల రాయదుర్గం మెట్రో టర్మినల్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు మెట్రో రైల్ మార్గాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో వెల్లడించారు. మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్టు నిర్మాణానికి ముహూర్తం ఖరారవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రో నిర్మాణ పనులకు డిసెంబర్ 9న సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారని తెలిపేందుకు సంతోషిస్తున్నానని ఆదివారం ట్వీట్ చేశారు. మైండ్‌స్పేస్ జంక్షన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు రూ.6,250 కోట్ల అంచనా వ్యయంతో 31 కి.మీ. పొడవున రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఆధ్వరంలో చేపట్టే ఈ ప్రాజెక్టు మూడేండ్లలో పూర్తవుతుందని పేర్కొన్నారు. ఇది కాకుండా బీహెచ్ఈఎల్-లడ్డీకాపూల్, నాగోల్-ఎల్బీనగర్ మధ్య మరో 31 కి.మీ మేర మెట్రో విస్తరణ కోసం డీపీఆర్‌ను పంపి కేంద్రతో చర్చలు జరుపుతున్నట్టు తెలిపారు.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా

విశ్వనగరంగా మారిన హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నగరంలోని ఏ మూల నుంచైనా శంషాబాద్ విమానాశ్రయానికి అతి తక్కువ సమయంలో చేరుకొనే లా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఇప్పటికే ప్రపంచంలోని అన్ని ప్రముఖ నగరాల్లోని ఎయిర్‌పోర్టులను మెట్రో రైలుతో అనుసంధానించారు. శంషాబాద్ విమానాశ్రయాన్ని సైతం అత్యుత్తమ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మెట్రోతో అనుసంధానించాలని, తద్వారా హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టాలని సీఎం కేసీఆర్ నిశ్చయించారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే ఫ్లైఓవర్లు, లింక్ రోడ్లు, ఇతర రహదారి వ్యవస్థలను బలోపేతం చేస్తున్న విషయం విదితమే. వీటితోపాటు ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రో రైల్ ప్రాజెక్టు కూడా పూర్తయితే హైదరాబాద్‌కు మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నది.

ఐటీ ఉద్యోగుల కష్టాలు తీరినట్టే

మైండ్‌స్పేస్-శంషాబాద్ మెట్రో రైల్ మా ర్గం అందుబాటులోకి వస్తే ఆయా ప్రాంతాల ప్రజలతోపాటు వెస్ట్‌జోన్‌లోని ఐటీ కంపెనీల ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుం ది. మొత్తం 31 కి.మీ. పొడవైన ఈ ఎలివేటెడ్ మార్గంలో బయో డైవర్సిటీ జంక్షన్, నానక్‌రామ్‌గూడ, నార్సింగి, టీఎస్ పోలీస్ అకాడమీ, రాజేంద్రనగర్, శంషాబాద్, ఎయిర్‌పోర్ట్ కార్గో, ఎయిర్‌పోర్ట్ టర్మినల్ వద్ద 8 స్టేషన్లను నిర్మించాలని ప్రతిపాదించారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి గచ్చిబౌలి, హిమాయత్‌సాగర్ మీదు గా శంషాబాద్ వరకు ఈ మార్గాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ 2018-19లోనే రూపొందించింది.

నేనే స్వయంగా వచ్చి పనులను పరిశీలిస్తా

సీఎం కేసీఆర్ తెలిపారు. 'ఒకనాడు ప్రజాదరణకు నోచుకోని ప్రభుత్వ దవాఖానలు, ప్రభుత్వ వ్యవస్థలు నేడు అత్యంత ప్రజాదరణతో రద్దీగా ఉంటున్నాయి. ఒకనాడు తెలంగాణ నుంచి బయటకు వలసలు ఉండేవి. నేడు ఇతర ప్రాంతాల నుంచి మనదగ్గరకు వలస వస్తున్నారు. దాదాపు 30 లక్షల మంది పక రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలస వచ్చి బతుకుతున్నారు. స్వరాష్ట్రంలో ఆర్థిక వనరులు పెరిగాయి. పరిపాలనా సంసరణలతో గడప గడపకూ పాలనను తీసుకపోతున్నం. అన్ని శాఖల్లో పని పెరిగింది. ప్రజాకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలి' అని స్పష్టం చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను ఎంత సమర్థంగా తీర్చగలమనేదే ప్రభుత్వ ఉద్యోగికి ప్రధాన కర్తవ్యం కావాలని సీఎం ఉద్ఘాటించారు. అన్ని రంగాలు వాటంతట అవే పనిచేసుకొంటూ పోయే స్థితికి తెచ్చామని చెప్పారు.'గతంలో వానకాలం రెండుమూడు నెలలు మాత్రమే వుంటుండే. నేడు నిత్యం వానలు పడుతుండటంతో అభివృద్ధి పనుల కాలం తగ్గింది. వర్షాలు లేని ఆరేడు నెలల్లోనే అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవాలి. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి' అని అధికారులకు సూచించారు.

నిజామాబాద్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాలి

ప్రగతి పథంలో దూసుకుపోతున్న నిజామాబాద్ నగరంలో అభివృద్ధి ద్విగుణీకృతమై కండ్లకు కట్టేలా ఉండాలని అధికారులకు సీఎం కేసీఆర్ సూచించారు. రెండున్నర నెలల్లో ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. తాను అక్కడ పర్యటించి పనులను పరిశీలిస్తానని తెలిపారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, మున్సిపల్ తదితర అన్ని శాఖలను సమన్వయం చేసి పనులు పూర్తిచేయాలని స్థానిక ఎమ్మెల్యే గణేశ్ బిగాలను ఆదేశించారు. నిజామాబాద్ అభివృద్ధికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మంజూరైన నిధులతోపాటు మరిన్ని నిధులను విడుదల చేయాలని ఆర్థికశాఖ కార్యదర్శిని సమీక్ష సమావేశం నుంచే ఫోన్ చేసి ఆదేశించారు. 'ఒకనాడు గందరగోళంగా ఉన్న ఖమ్మం నగరం ప్రభుత్వ కృషితో నేడు సుందరంగా మారింది. ఖమ్మంలాగానే నిజామాబాద్‌ను తీర్చిదిద్దాలి. అధికారులంతా కలిసి ఖమ్మం వెళ్లి అభివృద్ధిని పరిశీలించి రండి' అని నిజామాబాద్ అధికారులు, ఎమ్మెల్యేకు సూచించారు. రోడ్ల నిడివిని అంచనా వేసి గ్రావెల్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని ఆదేశించారు. స్మశాన వాటికలు, సమీకృత మారెట్లు, కమ్యూనిటీ హాళ్లు, డంప్ యార్డులు, వెజ్ %--% నాన్ వెజ్ మారెట్లు ఎన్ని అవసరమో గుర్తించి వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలో సరిపడినన్ని మాడ్రన్ దోభీఘాట్‌లు, సెలూన్లను నిర్మించాలని తెలిపారు. పబ్లిక్ గార్డెన్లను తక్షణమే మెరుగుపరచాలని ఆదేశించారు. తాను చిన్నతనంలో తిలక్ గార్డెన్‌లో కూర్చొనేవాడినని కేసీఆర్ గుర్తుచేసుకొన్నారు. తిలక్ గార్డెన్‌ను పునరుద్ధరించాలని సూచించారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్‌ను సుందరీకరించాలని కోరారు. నగరంలోని మొత్తం ప్రభుత్వ భూములెన్ని, వాటిల్లో ప్రజావసరాల కోసం వినియోగించుకొనేందుకు ఎన్ని అనువుగా వున్నాయో లెక్కలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణం తర్వాత వివిధ శాఖలు ప్రస్తుత కార్యాలయాలను ఖాళీ చేశాయని, వాటిని ఇతర అవసరాల కోసం వాడుకొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. 'నేను రెండు నెలల్లో నిజామాబాద్ వస్త. మీరు చేసిన పనులను పరిశీలిస్త. అందమైన నిజామాబాద్‌ను ఆవిష్కరించాలి' అని సీఎం స్పష్టంచేశారు. నగరంలో ఆడిటోరియం నిర్మాణ పనుల పురోగతిని సీఎంకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వివరించారు. నగరంలో బస్టాండ్, క్రీడా ప్రాంగణం నిర్మించేందుకు భూమి కేటాయించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. హజ్ భవన్ నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను ఆ శాఖ మంత్రి కేటీఆర్ వివరించారు. సమావేశంలో మంత్రులు ఎమ్మెల్సీలు వెంకట్రామిరెడ్డి, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేశ్ బిగాల, జీవన్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్ కుమార్, సీడీఎంఏ ఎన్ సత్యనారాయణ, నిజామాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ చిత్ర, నిజామాబాద్ జిల్లా పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, రెవెన్యూ, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆర్గాన్ డోనర్ కుటుంబాలకు డబుల్ బెడ్రూం స్కీంలో ప్రాధాన్యత

మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్ : ఆర్గాన్ డోనర్ల కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ స్కీమ్‌లు అందేలా చూస్తామని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. ఆర్గాన్ డోనర్ల పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో సీట్లు కేటాయించి, ఉచిత విద్యను అందజేస్తామన్నారు. నేషనల్ ఆర్గాన్ డొనేషన్ డే సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 162 మంది ఆర్గాన్ డోనర్ల కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు. పుట్టెడు దు:ఖంలోనూ అవయవదానానికి ఒప్పుకుని, ఇంకొకరికి ప్రాణదానం చేసినవారందరూ ఎంతో స్ఫూర్తిదాయకం అని మంత్రి ప్రశంసించారు. అలాంటి వారందరికీ చేతులెత్తి మొక్కుతున్నానన్నారు. "వైద్య రంగం ఎంత అభివృద్ధి చెందినా.. కిడ్నీ, కాలేయం, గుండె తదితర అవయవాలను కృత్రిమంగా తయారు చేయలేము. అంతటి సాంకేతికత అభివృద్ధి చెందలేదు. మరణించిన తర్వాత విలువైన అవయవాలు మట్టిలో కలిపే కంటే దానం చేయడం ఎంతో మిన్న. బ్రెయిన్‌డెడ్ అయిన సందర్భాల్లో కుటుంబ సభ్యులు సామాజిక బాధ్యతను నిర్వర్తించి, ఆర్గాన్ డొనేషన్ ద్వారా ప్రాణం పోయాలి"అని మంత్రి సూచించారు.

దాతల కోసం 3,180 మంది ఎదురుచూస్తున్నరు..

2013లో ప్రారంభమైన జీవన్‌దాన్ ప్రోగ్రాం ద్వారా ఇప్పటి దాకా 1,142 మంది నుంచి 4,316 ఆర్గాన్స్ సేకరించి, అవసరం ఉన్నోళ్లకు ట్రాన్స్‌ప్లాంట్ చేశారని హరీశ్ రావు వెల్లడించారు. ఇంకో 3,180 మంది ఆర్గాన్స్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకుని ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజలంతా ఈ విషయాన్ని అర్థం చేసుకుని, బ్రెయిన్ డెడ్ సందర్భాల్లో ఆర్గాన్ డొనేషన్‌కు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్‌లోనూ బ్రెయిన్ డెత్ కేసులను గుర్తించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

ఉద్యమకారుడని అధికారమిస్తే.. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసిండు

వైఎస్సార్‌టీపీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల

నర్సంపేట, వెలుగు: ఉద్యమకారుడని సీఎం కేసీఆర్ కు ప్రజలు అధికారం ఇస్తే.. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిండని వైఎస్సార్‌టీపీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాలు, నిరుద్యోగ భృతి, పోడు భూములకు పట్టాలు, ఉచిత విద్య, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు అంటూ అన్ని వర్గాలనూ మోసం చేసిన కేసీఆర్ ఒక 420 అని విమర్శించారు. షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్ర ఆదివారం 222వ రోజున 3,500 కిలోమీటర్లు పూర్తయింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నర్సంపేటలోని వైఎస్ఆర్ పార్క్‌లో ఏర్పాటు చేసిన భారీ పైలాన్‌ను తల్లి విజయమ్మతో కలిసి షర్మిల ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో గురిజనులను దత్తత తీసుకుంటానన్న కేసీఆర్ ఇప్పటివరకు ఆ ఊరి ముఖం కూడా చూడలేదన్నారు. నర్సంపేట ప్రాంతంలో రాళ్ల వాన పడి 15 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగితే.. బాధిత రైతులకు నయా పైసా పరిహారం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ధరణి పేరుతో రైతులను దగా చేశారని, రుణమాఫీ ముచ్చటే మరిచిపోయారని అన్నారు.

సుదర్శన్ రెడ్డికి కోట్ల ఆస్తులు ఎక్కడివి

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని షర్మిల ప్రశ్నించారు. నాడు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసిన ఆయనను ఉద్యమంలో పాల్గొన్నాడని గెలిపిస్తే.. ఇప్పుడు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కబ్జాదారులు, డబుల్ రిజిస్ట్రేషన్ల అక్రమార్కులకు అండగా ఉంటున్నారని.. సెటిల్మెంట్లు చేస్తూ కమీషన్లు తీసుకుంటున్నారని, నర్సంపేటలో గ్రీన్ ల్యాండ్స్ ను మాయం చేసింది ఎమ్మెల్యే అనుచరులేనని ఆరోపించారు. మిర్చి పరిశోధన కేంద్రం, ఫుడ్ ప్రాసెస్ యూనిట్ లు పెట్టిస్తానని మాట తప్పారన్నారు.

షర్మిలను దీవించండి: వైఎస్ విజయమ్మ

వైఎస్సార్ ఆశయాల సాధనతో తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం పాదయాత్ర చేస్తున్న షర్మిలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వైఎస్ విజయమ్మ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే షర్మిల పార్టీ పెట్టి పాదయాత్ర చేస్తోందన్నారు. వైఎస్ పథకాలు అమలు కావాలంటే షర్మిలను సీఎం అయ్యేలా దీవించాలని కోరారు.

బండి సంజయ్ అరెస్ట్

జగిత్యాల/మెట్‌పల్లి/నిర్మల్/భైంసా/కరీంనగర్ : ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర కోసం నిర్మల్ జిల్లా భైంసాకు బయల్దేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌ని పోలీసులు అరెస్టు చేశారు. కాపుకాసి.. వెంటాడి.. నాటకీయ పరిణామాల మధ్య ఆదివారం రాత్రి అదుపులోకి తీసుకుని కరీంనగర్‌కు తరలించారు. పాదయాత్రకు ముందు అనుమతి ఇచ్చి, తర్వాత పోలీసులు తనను అడ్డుకోవడంపై బండి సంజయ్ ఫైర్ అయ్యారు. షెడ్యూల్ ప్రకారమే ప్రజా సంగ్రామ యాత్ర చేసి తీరుతానని స్పష్టం చేశారు. మరోవైపు సంజయ్ అరెస్టుతో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలకు దిగారు. దీంతో కరీంనగర్ నుంచి కోరుట్ల వరకు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

వెంకటాపూర్ వద్ద చుట్టుముట్టి..

కరీంనగర్ నుంచి జగిత్యాల మీదుగా నిర్మల్‌కు సంజయ్ వెళ్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు జగిత్యాల టౌన్ పరిధిలోని తాటిపల్లిలో కాపుకాశారు. ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్ఐలు, 15 మంది పోలీసులు.. సంజయ్ కాన్వాయ్‌ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ సంజయ్ వారిని తప్పించుకొని ముందుకెళ్లారు. పోలీసులు కాన్వాయ్‌ని చేజ్ చేస్తూ ముందుకెళ్లగా.. మేడిపల్లిలోని మాజీ సర్పంచ్, బీజేపీ లీడర్ బొంగోని రాజాగౌడ్ ఇంటి వద్ద సంజయ్ కారు నిలిపి లోనికి వెళ్లారు. బయటకు వచ్చిన వెంటనే అరెస్ట్ చేసేందుకు పోలీసులు రాజాగౌడ్ ఇంటి ముందు ఆగారు. అక్కడికి పెద్దసంఖ్యలో బీజేపీ కార్యకర్తలు.. మరింత మంది పోలీసులు చేరుకున్నారు. రాత్రి 8 గంటల సమయంలో సంజయ్ కార్యకర్తల సాయంతో పోలీసుల కండ్లుగప్పి వేరే వెహికల్‌లో కోరుట్ల మార్గంలో వెళ్లారు. గమనించిన పోలీసులు 4వాహనాల్లో వెంబడించి కోరుట్ల సమీపంలోని వెంకటాపూర్ వద్ద చుట్టుముట్టారు. బలవంతంగా సంజయ్‌ని అదుపులోకి తీసుకొని కరీంనగర్ వైపు వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో రోడ్లపైకి చేరారు. జగిత్యాల టీఆర్ నగర్ వద్ద టైర్లు తగులబెట్టి రాస్తారోకో చేశారు. దీంతో సంజయ్‌తో వస్తున్న పోలీసుల వెహికల్స్ కొద్దిసేపు ఆగిపోయాయి. తర్వాత సంజయ్‌ని కరీంనగర్ తరలించారు.

అనుమతి ఇచ్చి అడ్డుకుంటరా: సంజయ్

పోలీసుల తీరుపై బండి సంజయ్ మండిపడ్డారు. జగిత్యాల జిల్లా పరిధిలో తాను ఎలాంటి సమావేశాలు పెట్టడం లేదని, అలాంటప్పుడు తనని ఇక్కడ ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. పాదయాత్రకు ముందుగా అనుమతి ఇచ్చిన పోలీసులు, తీరా అన్ని ఏర్పాట్లు చేసుకున్నాక క్యాన్సల్ చేయడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఓ వైపు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా వస్తున్నారని, ఇలాంటి టైంలో భైంసా సున్నితమైన ప్రాంతం అని పోలీసులకు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. "భైంసా ఏమన్నా నిషేధిత ప్రాంతామా అక్కడికి ఎందుకు వెళ్లకూడదు భైంసాను కాపాడలేని ముఖ్యమంత్రి.. రాష్ట్రాన్ని ఎలా కాపాడతాడు" అని ఫైర్ అయ్యారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహించి తీరుతామని సంజయ్ స్పష్టం చేశారు.

భగ్గుమన్న బీజేపీ శ్రేణులు

బండి సంజయ్ అరెస్టుపై బీజేపీ శ్రేణులు భగ్గుమన్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంతోపాటు కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మెట్‌పల్లి పట్టణంలో గంటన్నరకు పైగా రాస్తారోకో చేపట్టారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆదివారం సాయంత్రం మెట్ పల్లిలోని బస్ డిపో వద్ద పోలీసులు బారికేడ్లు పెట్టి వాహన తనిఖీలు చేపట్టారు. దీంతో సంజయ్‌ను అరెస్టు చేస్తారనే అనుమానంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. సంజయ్ ని వెంకటాపూర్ వద్ద పోలీసులు అరెస్టు చేసినట్లు తెలియడంతో ఎన్ హెచ్ 63పై బైఠాయించారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బండి సంజయ్ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీ సులు వారిని చెదరగొట్టారు.

అనారోగ్యంతో మృతి చెందిన యువకుడి కుటుంబానికి ఆర్థిక సాయం : జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్త మిర్రర్ నవంబర్ 27 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలో రాంపూర్ గ్రామంలో కాకి యాదయ్య S/o రాములు యువకుడు ఆరోగ్యంతో మరణించడం జరిగింది. ఈవిషయం స్థానిక యువ నాయకుడు బోదాసు నరసింహ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పలవెంకటేష్ వారి ఆత్మా కు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకోవడం జరిగింది తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3000రూపాయలను ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ యాదయ్య మనోహర్ ఆంజనేయులు యువ నాయకుడు బోదాసు నరసింహ విజయ్ షర్పు తదితరులు పాల్గొనడం జరిగింది.

బాచుపల్లిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

బాచుపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: బాచుపల్లి లోని ఏపీఆర్ ప్రణవ్ ఎంటీరియా ఎంక్లేవ్ లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజకు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, కాలనీ అసోసియేషన్ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. స్వామి వారి ఆశిస్సులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. నిజాంపేట్ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రదీప్, గురు స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు, స్వాములు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ఎమ్మెల్యే కేపి వివేకానంద్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు మరియు నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని చింతల్ లోని కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ.. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రూ.50 లక్షలు సీసీ రోడ్లకు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఇంద్రనగర్-బి బస్తీ ప్రజలు

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్-బికి చెందిన బస్తీ వాసులు ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని చింతల్ లోని తన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీసీ రోడ్ల అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభమవడంతో బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మీర్జా రషీద్ బైగ్, తాజ్ మరియు బస్తీ వాసులు పాల్గొన్నారు.

రెడ్డి అవెన్యూ కాలనీ సమస్యల పరిష్కారంలో ముందుంటా ఎమ్మెల్యే కేపి వివేకానంద్

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన రెడ్డి అవెన్యూ సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని చింతల్ లోని తన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో ఎస్ఎన్డిపి నాలా పనులు, 1డి, 2డి వద్ద నెలకొన్న వరద నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్ తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గురునాథ్, సెక్రెటరీ సత్యనారాయణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే కేపి వివేకానంద్

సుభాష్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని హమీద్ బస్తీ - రాళ్ళకుంట వద్ద మజిద్ ఈ మెహ్రాజ్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజీద్ నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మైనార్టీలకు సరైన గుర్తింపు లభించిందన్నారు. ముస్లీం పేదింటి ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టి ప్రభుత్వం ఆసరాగా నిలుస్తుందని గుర్తు చేశారు. పండగలు ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం కానుకలు అందజేస్తుందని చెప్పారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మైనార్టీ సోదరులకు ఎటువంటి సహాయ సహకారాలకైనా సిద్ధంగా ఉంటానని అన్నారు. శివాలయ నగర్ వద్ద ముస్లీం గ్రేవియార్డు అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి మోడల్ గ్రేవియార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి శివాలయ నగర్ ముస్లీం గ్రేవియార్డ్ వద్ద చేపట్టవలసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్లు మహ్మద్ సలీముద్దిన్, చాంద్ పాషా, మహ్మద్ వలీ, మెహ్రాజ్ మజిద్ ప్రెసిడెంట్ మహ్మద్ ఆరిఫ్, వైస్ ప్రెసిడెంట్ మన్నన్, ఖాజా, డాక్టర్ హుస్సేన్, జావిద్, జనరల్ సెక్రెటరీ మహ్మద్ యూసుఫ్, జాయింట్ సెక్రటరీ మొయినుద్దీన్, క్యాషియర్లు అక్బర్ ఖాన్, మహ్మద్ వాజిద్, మహ్మద్ యాకూబ్ మరియు కమిటీ సభ్యులు, నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు 40.000 రూపాయలు ఆర్థిక సహాయం

జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ .. జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్.. గంప వెంకటేష్ గుప్తా పిఎసిఎస్ చైర్మన్

కడ్తల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 27 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల్లో మరణించిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 40,000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి అందించారు. మండలంలో రావిచేడ్ గ్రామంలో ఇటీవలే కోమలపల్లి లక్ష్మమ్మ, కుమ్మరి జంగయ్య, కోట్ల కిష్టమ్మ, మృతి చెందారు ముందుగా జడ్పిటిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు గ్రామంలో ఇటీవల నర్సింహా గొర్రెలమందపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటనలో 22 గొర్రెలు మరణించాయి. మండే బాలకిష్టి, గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడం 9 గొర్రెలు మృతి చెందాయి బాలకిష్టి నరసింహను పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయల చొప్పున 10000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన తన్నీరు బాలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు వాసుదేవపూర్ గ్రామపంచాయతీకి చెందిన బొజ్జ లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. గడ్డమీద తండ గ్రామపంచాయతీ పరిధిలోని వెలుగు రాళ్ల తండాకు చెందిన ఈ. దశరథ్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహ సర్పంచులు లక్ష్మీ నర్సింహారెడ్డి సులోచన సాయిలు ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ ఉపసర్పంచులు రామకృష్ణ వెంకటేష్, రమణ వార్డు సభ్యులు బిక్షపతి రామచంద్రయ్య పవన్ మల్లేష్ అలివేలు మానస గిరి నాయకులు రమేష్ యాదవ్, వార్డు సభ్యులు పవన్, రవి, అలువేల, మానస గిరి, బిక్షపతి, రామచంద్రయ్య, పి ఏ సీ ఎస్ డైరెక్టర్ డైరెక్టర్ శ్రీనివాస్ లాయక్ అలీ , నాయకులు కసన లింగం, జమీర్, భిక్షపతి, యాదగిరి, రాములు, లక్ష్మీ న యువకులు రమేష్ ఇషాద్ కృష్ణ శీను నాగార్జున సురేష్ , తదితరులు పాల్గొన్నారు

కార్మికుల హక్కుల రక్షణకై కార్మికులు పోరాడాలి: ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యూసుఫ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 27 : భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో జరుగుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ మండలనుండి కార్మికులు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ ర్యాలీ ని యూసుఫ్ ప్రారంభిస్తు కార్మికుల హక్కుల పరిరక్షణకై, కాంట్రాక్టు ఉద్యోగాలను పూర్తిగా రద్దు చెయ్యాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటుకు, ప్రతి ఐదు సంవత్సరాలకు వేతన సవరణ చెయ్యాలని,అనేక ఇతర కార్మిక సంక్షేమ చర్యల కోసం పోరాట కార్యాచరణను రూపొందించడానికి ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి , నియోజకవర్గ అధ్యక్షుడు హరనాథ్,సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాము, బాచూపల్లి కార్యదర్శి శ్రీనివాస్,ఏఐటీయూసీ నాయకులు సహదేవ్ రెడ్డి,సుంకి రెడ్డి,మహిళా సమాఖ్య కార్యదర్శి హైమావతి,సత్యవతి, స్వరూప, నగప్ప,సామెల్, శ్రీనివాస్ ,శేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డి, ఇమామ్, చంద్రయ్య, పర్వీనా సుల్తానా,వినయ్,యాదయ్యభీష్మా, అశోక్ రెడ్డి, అనిల్,సోమయ్య,మల్లారెడ్డి,లతో పాటు వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.సి.రిజర్వేషన్ పెంచాలని డిమాండ్: బహుజన సమాజ్ పార్టీ

ఎట్టి ఆంజనేయులు కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షుడు

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 27 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజ కవర్గం కల్వకుర్తి అసెంబ్లీ స్థాయిలో రాష్ట్ర కమిటీ ఆదేశాలకు మేరకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై కల్వకుర్తిలో ఎట్టి ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమిది వెంకటయ్య మాట్లాడుతూ ఈ దేశంలో గాని తెలంగాణ రాష్ట్రం లో గాని బి సి జనాభా లెక్కల ప్రకారం వారి జనాభా ఎక్కువ అయినా వారి కోసం బి సి గణన ఎందుకు చేయడం లేదు, అదేవిధంగా మా బిసిల కోసం బీఎస్పీ అని పేర్కొన్నారు మా డిమాండ్ లు 52%ఉన్న బీసీ జనాభాకు 27%రిజర్వేషన్లా? 52 % చేయాలి బీసీ క్రిమిలేయర్ విధానం ఎత్తివేయాలి హైకోర్టు,సుప్రీం కోర్టుల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాలి అలాగే భి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు, బహుజనులను ఓట్లు కోసం మాత్రమే వినియోగించు కుంటున్నారు అని పేర్కొన్నారు కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ఎట్టి ఆంజనేయులు మాట్లాడుతూ 8% ఉన్న అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు 52శాతం ఉన్న బీసీలకు 27శాతమా? అని ప్రశ్నించారు.తక్షణమే రిజర్వేషన్లు పెంచాలన్నారు.అసెంబ్లీ ఇంచార్జ్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.హైకోర్టు,సుప్రీంకోర్టులో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ లకు రిజర్వేషన్లు ఇవ్వాలని,బీసీ క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయలన్నారు.70 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్,బీజేపీ పార్టీలు బీసీల కులగణను ఎందుకు చేపట్టడం లేదన్నారు.1979లో ఏర్పాటైన మండల్ కమీషన్ సిఫారసులను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వాలు బీసీలపై కుట్ర పన్నాయని ఆరోపించారు కల్వకుర్తి జే ఏ సి చైర్మన్ సధనందం గౌడ్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు పెంపు కోసం బీఎస్పీ చేస్తున్న ఉద్యమానికి అందరూ మద్దుతుగా ఉంటాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, జే ఏ సి చైర్మన్ సదనందం గౌడ్, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, శ్రీనివాస్ యాదవ్,ఎట్టి ఆంజనేయులు బిసి జిల్లా విద్యార్థి అధ్యక్షులు మందు యాదవ్,శ్రీశైలం, చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీచర్స్ భవన్ ప్రారంభం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) నూతన భవనాన్ని ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక సదర్ నగర్ లో భవన నిర్మాణం పూర్తి చేసుకొని ఆదివారం యుటిఎఫ్ నాయకులు ప్రారంభించారు. టీచర్స్ భవన్ లోని నూకల చలపతి రెడ్డి స్మారక మీటింగ్ హాలును నూకల జగదీశ్వర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతి, బదిలీల షెడ్యూల్ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో బడులు బాగుపడాలంటే పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని అనేక సంవత్సరాలుగా స్కూల్ అసిస్టెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు, డీఈఓ ల ప్రమోషన్లు లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యా వరంగంలో పర్యవేక్షణ లేక విద్యా ప్రమాణాలు కొంటుపడుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మనబడి పనులు ఇప్పటివరకు 30% కూడా పూర్తి కాలేదని వీటికి సంబంధించిన 3,497 వేల కోట్ల రూపాయలు రూపాయలను విడుదల చేసి పనులు పూర్తి చేయాలని అన్నారు. ఎంఈఓ బాలాజీనాయక్, యుటిఎఫ్ నాయకులు బక్క శ్రీనివాస్ చారి, నాగమణి ఎం.శ్రీనివాస్రెడ్డి, బంగారయ్య, సిహెచ్ వెంకన్న, పాల్వాయి శ్రీనివాస్, పాల్గొన్నారు.

నూతన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన యువ నాయకుడు దొడ్ల రామకృష్ణ గౌడ్

ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ నవంబర్ 27 : శేర్లింగంపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ మరియు 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పిలుపుమేరకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తా మరియు తులసి వనం అపార్ట్మెంట్స్ లో నూతన ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండిన పౌరులందరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే ఓటర్ కార్డ్ ఐడిలో మార్పులు చేర్పులు చేసుకోవాలనుకునే వారు కూడా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుని వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, భాస్కర్ రెడ్డి, వెంకటేష్, అగ్రవాసు, మల్లేష్, ఫారూఖ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, శిరీష సత్తుర్, మంజులా, షేక్ బీబీ, రేణుక, సురేఖ, ప్రీతి, రాములుగౌడ్, రాజుపటేల్, కైసర్, నరసింహులు, కూర్మయ్య, అర్వరవి, మహేష్, దేవేందర్, కటికరవి, సంతోష్, కరుణాకర్, రామచందర్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే కేపి వివేకానంద్

కొంపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జయభేరి పార్క్ బ్యాంక్ కాలనీ వాసులు ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని చింతల్ లోని తన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో సీసీ రోడ్లు, చిల్డ్రన్ పార్క్, కమిటీ హాల్, కరెంటు స్తంభాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కిట్టు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి వివిధ శుభకార్యాలకు ఆహ్వాన పత్రికల అందజేత

శంభీపూర్, వార్త మిర్రర్ నవంబర్ 27 : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు, అయ్యప్ప స్వాములు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకార్యాలు, పడి పూజలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

రంగాపురం గ్రామంలో బి.జె.పి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బి.జె.పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : బొమ్మలరామారం మండలం రంగాపురం గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించిన సుదగాని హరిశంకర్ గౌడ్ . ఈ కార్యక్రమంలో బి.జె.పి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ బి.జె.పి మండల పార్టీ అధ్యక్షులు జెగ్గర్ల ఆనంద్ గౌడ్ ,నాగినేనిపల్లి యమ్.పి.టి.సి పక్కీర్ రాజేందర్ రెడ్డి ఎస్.సి మెర్చా జిల్లా అధ్యక్షులు వేముల నరేష్ బి.జె.పి మహిళ మెర్చా అధ్యక్షురాలు నిమ్మల ధనమ్మ ,కిసాన్ మెర్చా మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి బూత్ ఇంజార్జ్ గిరి ప్రసాద్ రెడ్డి సీనియర్ నాయకులు రవిశంకర్. పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతిపత్రాన్ని అందించిన బహదూర్ పల్లిలోని వినాయక నగర్ వాసులు

బహదూర్ పల్లి, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ బహదూర్ పల్లిలోని వినాయక నగర్ వాసులు ఆదివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మా కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గ్యార్వి షరీఫ్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్

చింతల్, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ మహబూబ్ సుభాని దర్గా వద్ద నిర్వహించిన గ్యార్వి షరీఫ్ వేడుకలో ఆదివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహ్మద్ మక్సూద్ అలీ, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, సయ్యద్ రషీద్, పెద్దబాల్ అంజన్ గౌడ్, వహీద్ ఖురేషి, చాంద్, షేక్ మహబూబ్, మొహ్మద్ అలీ, నరేష్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 27 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో యువకులకు క్రికెట్ కిట్టును ఐక్యత ఫౌండేషన్ ద్వారా అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన క్రికెట్ కిట్ ను గ్రామ యువకులకు అందజేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు అందజేశారు ఈ సందర్భంగా ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే అటలపై పట్టు సాధించాలని అన్నారు యువత తమ ఖాళీ సమయాన్ని క్రీడలపై పట్టు సాధించేందుకు ఉపయోగించాలని ఆయన పేర్కొన్నారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి యువకులు క్రీడల్లో రాణించాలే ఉద్దేశంతో క్రీడా కారులకు ప్రోత్సహించడం జరుగుతుంది,మానసిక ఉల్లాసాన్ని పొందాలని ప్రోత్సహిస్తూ క్రికెట్ కిట్టును అందజేస్తున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో తర్నికల్ మాజీ సర్పంచ్ రాజు నాయాక్,గోళి రంజిత్ రెడ్డి, వసూరం,రాజు నాయక్,గోపాల్ ,చిన్న నాయక్,రవి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,ఆవ గణేష్, హసన్,షఫీ,శేఖర్,శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ని శాలువాతో సత్కరించిన మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు

మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 27 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ అధ్యయన యాత్ర ముగించుకొని స్వరాష్ట్రానికి విచ్చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వారి పాలకవర్గం ఆధ్వర్యంలో అధ్యయన యాత్రకు సహకరించి మరియు తోడ్పాటు అందించిన స్థానిక శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ని సత్కరించిన అమంగల్ మార్కెట్ కమిటీ అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ మార్కెట్ యార్డులలో రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు విషయాలను ఎమ్మెల్యే కి వివరించారు ఈ సందర్భంగా ఆమనగల్ మార్కెట్ కమిటీ నుండి మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ మరియు వారి బృందం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో వ్యవసాయ మార్కెట్ అధ్యయన యాత్ర దిగ్విజయంగా ముగించుకొని రావడంతో మార్కెట్ బృందానికి ఘన స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి మరియుడైరక్టర్ సురమాళ్ల సుభాష్. డైరెక్టర్లు రమేష్ నాయక్, లాయక్ అలీ, నూకం శేఖర్, నిరంజన్, నరసింహ గౌడ్ మరియు ఇతర మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

2,00,000 రూపాయల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 27 : హైదరాబాద్ లోని తమ నివాసంలో కల్వకుర్తి పట్టణానికి చెందిన ఎం డి సిరాజ్ వెన్నుముక సంబంధిత వ్యాధితో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు తమ ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్సీ కి విన్నవించగా ఎమ్మెల్సీ ప్రత్యేక చొరవ తీసుకుని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 2.00.000 రూపాయల ఎల్ ఓ సి నీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. పేదవారికి ఎలాంటి కష్టం రాకూడదు అని వారి వైద్య సేవలకు అయిన ఖర్చులు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. తమ వినతిని మన్నించి రెండు లక్షల రూపాయల ఎల్ ఓ సి నీ మంజూరు చేయించినందుకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపిన కేఎన్ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు. రేష్మ అజర్ సలీమా బీబీ. కళమ్మ మంగ హాజీ తదితరులు పాల్గొన్నారు

ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బండారు వరప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ను కలిసిన నాయకులు

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 27 : ఆదివారం చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్య వైశ్య సంఘం తరపున కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద ని క్యాంపు కార్యాలయంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బండారు వరప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి పలు సమస్యల పై వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలపై ఎల్లవేళలా నన్ను సంప్రదించండి మీ సమస్యలను తీరుస్తానని అన్నారు, ఆర్య వైశ్య సంఘం నాయకులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు గుప్తా,అంజయ్య గుప్తా,ప్రభురాజ్ గుప్తా,శేఖర్ గుప్తా,రవి గుప్తా,నందు గుప్తా,రాజు గుప్తా,విజయ్ కుమార్ గుప్తా,వెంకటేష్ గుప్తా, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

నాచారం,వార్తమిర్రర్,నవంబర్27:జనహృదయనేత,ప్రజా నాయకులు,పేదల పెన్నిధి, సంఘ సేవకులు టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను అట్టహాసంగా,ఆర్భాటంగా ఆదివారం మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. బాణాసంచాలు కాల్చి, మేళ తాళాలతో, గజమాలలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బెతి సుభాష్ రెడ్డి,ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై బండారి లక్ష్మారెడ్డి ని శాలువా తో సత్కరించి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తీసుకువచ్చిన కేకులను కట్ చేశారు.నగరం నలు మూలల నుంచి వేలాదిమంది పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శాంతి కపోతాలను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ శాంతి సాయి జన శేఖర్, కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్,పన్నల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,గుండారపు శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి,గరిక సుధాకర్,కాసం మహిపాల్ రెడ్డి,కాటపల్లి రవీందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,పిట్టల నరేష్ ముదిరాజ్,ఎండి మస్తక్, వేముల సంతోష్ రెడ్డి,టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో భారీగా చేరిన బడంగ్ పేట కార్పొరేషన్ యువకులు

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : టీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం బడంగ్ పేట కార్పొరేషన్ పరిధిలో 32 డివిజన్లల్లో బీజేపీ బలోపేతం అవుతుందన్నారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు. ఇవాళ బడంగ్ పేటకు చెందిన సతీష్ త్రినాథ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున యువకులు బీజేపీలో చేరారు. యువకులందరికీ కాషాయం కండువాలు కప్పి పార్టీకి ఆహ్వానించారు శ్రీరాములు యాదవ్. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ బడంగ్ పేట కార్పొరేషన్ గా మారినాకాలనీలకు కనీసం రోడ్లు, డ్రైనేజీ వాటర్ మౌలిక వసతులు కల్పించటంలో పాలకులు విఫలమయ్యారని దుయ్యబట్టారు. విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డికి అధికారమే తప్పా అభివృద్ధి ధ్యాస లేదని మండిపడ్డారు ప్రతీ డివిజన్ కాలనీల్లో శిలాఫలకాల వేయటం తప్పా అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. అధికారులు సైతం పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని సూచించారు అందెల శ్రీరాములు యాదవ్ టీఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన యువత బీజేపీ వైపు మల్లుతున్నారని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలో నిరుద్యోగ భృతి అమలు చేసేందుకు మంత్రి సబితమ్మ కృషి చేయాలని సూచించారు శ్రీరాములు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు రాళ్లగుడెం రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు సామ సంజీవరెడ్డి, నడికుడి యాదగిరి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, అమితా శ్రీశైలం చారి పెత్తుల పుల్లారెడ్డి, పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి అరవింద్ %యి% సోనూ యాదవ్ భరత్ పాశం శివ, అడికె రవితేజ, భువనచంద్ర నిషికాంత్ రెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

సగరుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం భారీ బహిరంగ సభ

సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర

యాదాద్రి వార్తమిర్రర్ :న్యాయమైన డిమాండ్ల సాధన కోసం త్వరలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 'సగర గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ప్రకటించారు.

రాజపేట కాంగ్రెస్ పార్టీకి కంచు కోట

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్: రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామల గ్రామ శాఖ అధ్యక్షులు,మండల ప్రజాప్రతినిధులు, మండల జిల్లా నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజపేట మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,ఏ కార్యకర్తకు,ప్రజలకు ఎక్కడ ఎవ్వరికీ ఏ సమస్య వచ్చిన నేను ముందుటనని తెలిపారు గ్రామాల్లో ప్రతి ఒక్కరు కేసీఆర్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా ఉన్నారని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అయితే ఈ సమావేశంలో నిన్న కేటీఆర్ వద్దకు నిధుల కోసం వెళ్లి మోసపోయిన యాదగిరిగుట్ట కౌన్సిలర్లు, ఎంపిటిసిలు సమావేశంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధులు ఇస్తామని చెప్పి ఫోన్లు ఆఫ్ చేసి లాక్కొని పార్టీ లోకి చేరాలని చెప్పి మాకు ఇష్టం లేకుండానే కండువా కప్పారని తెలిపారు.

అయ్యప్ప స్వామి సహస్ర కళాభిషేకంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్కాన్ గూడ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన సహస్ర కళాభిషేకానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సంఘ బలోపేతం కోసం 'కుల జనగణన' పూర్తి చేయాలని పిలుపు

సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ : న్యాయమైన డిమాండ్ల సాధన కోసం త్వరలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 'సగర గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ప్రకటించారు. ఆదివారం గచ్చిబౌలి అంజయ్య నగర్ లోని సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో సగర సంఘం రాష్ట్ర పాలకవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సగరుల ప్రధానమైన డిమాండ్ల సాధన కోసం తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణ, జనగణన తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిపారు. రాష్ట్ర కార్యవర్గంలో ఉన్న ముఖ్య నాయకులు హాజరయ్యారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు రావాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ కు ఆహ్వానం

భువనగిరి టిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో వెబ్ సెట్ ప్రారంభోత్సవానికి మరియు బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ను ఆహ్వానించిన టిఆర్ఎస్ నాయకులు భువనగిరి టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం పాండు మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ తాజ్పూర్ గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్ తాజ్పూర్ టిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారమే ధ్యేయం కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్, వార్త మిర్రర్ నవంబర్ 27 : సమస్యల పరిష్కారమే ధ్యేయమని దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేత శంభీపూర్ కృష్ణ అన్నారు. మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం కృష్ణ ని కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

కర్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 27 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలం టాక్ రాజ్ గూడ తండా నివాసి వార్త్యవత్ జగన్ రాత్రి తండా దగ్గరే యాక్సిడెంట్ జరిగి మరణించడం జరిగింది కావున మృత దేహానికీ పూల మాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్న ఈ కార్యక్రమంలో బాచి రెడ్డీ శ్రీనివాస్ రెడ్డి జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు ఇర్షత్ కంబాలపల్లి అంజి కొప్పు కృష్ణ శ్రీకాంత్ రాజ శ్రీను తదితరులు పాల్గొన్నారు

భగవద్గీత నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం తెలుపుతుంది

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మార్గశిర మాసం చతుర్దశిని పురస్కరించుకొని ఆమన్గల్ మండలం చింతలపల్లి గ్రామంలో మళయాళ ఆశ్రమ స్వామిజీ శ్రీ శ్రీ శ్రీ శివానంద స్వామి గారు ఆధ్వర్యంలో సుకుమేటి ప్రతాపరెడ్డి దంపతులు నిర్వహించిన గీత పారాయణం సుందరకాండ పారాయణం రామకోటి జప యజ్ఞం సత్యనా రాయణ వ్రతం నిర్వహణలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ హిందూ మత విశ్వాసాల ప్రకారం హోమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. సమాజ శ్రేయస్సును కోసం, జీవితంలో ఎదురయ్యే కష్టాలను ప్రతికూల అంశాలను తొలగించడానికి హోమాలు నిర్వహిస్తూ ఉంటారని. సాధారణంగా వివిధ కారణాల వల్ల మనిషి మనస్సు ఎప్పుడూ చెడు ఆలోచనలు ద్వేషం కోపం మొదలైన వాటితో నిండి ఉంటుంది. ముఖ్యంగా డిజిటల్ సోషల్ మీడియా వచ్చిన తర్వాత మనస్సు అనవసరమైన ఆలోచనలతో చంచలమైంది. అందువలన చెడు ఆలోచనలు నియంత్రించి సక్రమమైన మార్గంలో నడవడానికి హోమాలు, జపాలు ఉపయోగపడుతాయి అని పాండురంగా రెడ్డి అన్నారు అదేవిధంగా భగవద్గీత పూజా పునస్కారాల గురించి వివరించే గ్రంధం కాదని, మన నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రతి అంశాన్ని గురించి మనం ఏ విధంగా వ్యవహరించాలో తెలియచెప్పే సమగ్ర మహద్గ్రంథం భగవద్గీత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల యుగెందర్ రెడ్డి, మూల హనుమంత్ రెడ్డి, ప్రహ్లాద్ రెడ్డి యం.వెంకట్ రెడ్డి పి జైపాల్ రెడ్డి జ్ఞానేశ్వర్ రెడ్డి మూల శ్రీకాంత్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

సొంత పట్టా భూమిని పంపిణీ చేస్తున్న కొత్త మనోహర్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాల సొంత ప్లాట్ కల తీర్చడం కోసం తన సొంత పట్టా భూమిని పంపిణీ చేస్తున్న మహేశ్వరం నియోజకవర్గం తెరాస కంటేస్టేడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం గట్టుపల్లీ గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేదలైన జి యాదమ్మ W/o రామచంద్రయ్య,ఎ . పద్మమ్మ W/o బజార్ ఎం .చంద్రమ్మ W/o కృష్ణయ్య బి పద్మమ్మా W/o నరేష్,జి . పద్మమ్మ W/o హన్మంతరెడ్డి, కె .అంజమ్మ W/o% బాలరాజు ఒక్కొక్కరికి 60 గజాల స్థలం చొప్పున 6 కుటుంబాలకు 360 గజాల స్థలాన్ని మహేశ్వరం నియోజకవర్గం తెరాస కంటేస్టేడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి తన సొంత పట్ట భూమిని ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది లబ్ధిపొందినవారు కొత్త మనోహర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పంట పొలాలను కాల్చి వెయ్యొద్దు: అక్కల రమేష్

అసిస్టెంట్ ప్రాజెక్టు పీయు మేనేజర్

రేగొండ : వార్త మిర్రర్ : రైతులందరూ వరి పొలాలలో కోసిన అనంతరం విచ్చలవిడిగా కాలబెట్టడం వల్ల పర్యావరణ దెబ్బతింటుందని అన్నారు, శనివారం రంగయ్యపల్లి గ్రామంలో మారి స్వచ్ఛంద సంస్థ, ప్రజ్వల్ రైతుల ఉత్పద్దార్ల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి బీసీఐ (మంచి పత్తి విధానాల) అగ్రో ఫారెస్ట్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో క్షేత్ర సదుపాయకర్త లాంసాని రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్టు పియు మేనేజర్ అక్కల రమేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ. రైతులందరూ వరి పొలాలలో కోసిన అనంతరం పంట పొలాలను కాల్చి వేయడం వలన పర్యావరణ దెబ్బతిండమే కాకుండా భూమి లోపల ఉన్నటువంటి నత్రజని, పొటాషియం, గంధకం, భాస్పరం, సేంద్రియ కర్బనం పదార్థాల లాంటివి నిర్వీర్యం జరుగుతుందని వీటివల్ల పంటకు కావలసినటువంటి పోషక విలువలు పూర్తిస్థాయిగా నాశనం అవడమే కాకుండా పర్యావరణం కలుషితమై సరైన దిగుబడి రాకపోవడం జరుగుతుందని అన్నారు, కావున రైతులందరూ ఎట్టి పరిస్థితులలో వరి పొలాలను కాల్చివేయద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర సదుపాయకర్త పల్నాటి రాంబాబు, ఎల్జి గ్రూప్ ఉత్తమ రైతు వంగ అశోక్,గ్రామ రైతులు చెర్రీ సమ్మయ్య ,నర్సింగరావు, నాగేశ్వరరావు, సాయన్న, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చింతల్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు

సదానందం ఆధ్వర్యంలో బీజేపీ లో చేరిన చంద్రా నగర్ యువకులు, మహిళలు

కాషాయ కండువా కప్పి స్వాగతించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

చింతల్ డివిజన్, వార్త మిర్రర్ నవంబర్ 27 : చంద్ర నగర్ కు చెందిన పలువురు యువకులు, మహిళలు డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సదానందం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీ లో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు, ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం బస్తీల సమస్యలు గాలికి వదిలేసిందని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రాగానే బస్తీలలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. బీజేపీ ని ప్రతి బస్తీలో ఆశీర్వదించి టీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. బీజేపీ లో చేరిన వారిలో రాం సాయి, నాగేశ్వర్ రావ్, రాజు శ్రీధర్, సురేష్, సత్యం, ఆంజనేయులు, మహేష్, సమీర్, భరత్, సాయి, చందు, రమణ, వసంత, నాగమణి, సుజాత, మమత, భానుమతి, సురేఖ, పార్వతి, ఝాన్సీ, రాణి తదితరులు ఉన్నారు.

సమాజ చైతన్యానికి జర్నలిస్టులు నాంది

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లో జర్నలిస్టుల సేవలు కీలకం

జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ నవంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి : ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ సూర్యాపేట జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాజ చైతన్యానికి జర్నలిస్టులు నాంది అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు విజయవంతంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిది అన్నారు ప్రజలకి ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారిదిగా ఉంటూ సమస్యలను వెలుగులోకి తెస్తూ సమస్యలకు పరిష్కారం చూపుతూ చేస్తున్న సేవలు ఎనలేనివి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, జర్నలిస్టు ఫోరం నాయకులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి 18వ మహాపడిపూజ

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్27: శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 18వ పడి గురుస్వామి వరకు చేరుకోవడం పూర్వ జన్మ యోగమని ఎల్లారెడ్డి గూడ అయ్యప్ప స్వామి భక్త బృందం వ్యవస్థాపక చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ మీడియా సెల్ అధ్యక్షులు బైరి భాస్కర్ గౌడ్ గురు స్వామి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ గ్రామంలో ముదిగొండ పాండు గురు స్వామి18 వ పడిపూజ బైరి భాస్కర్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల పాటు అయ్యప్ప స్వామి దీక్ష చేయడం అనేది తెలివితో డబ్బుతో సాధ్యం పడదు అన్నారు. అది కచ్చితంగా పూర్వజన్మ సుకృతం యోగం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,మాజీ కౌన్సిలర్ కొత్త రామారావు,కాసం మహిపాల్ రెడ్డి, గురుస్వాములు వడ్లోజు జ్యోతిర్మయ చారి, మాడిశెట్టి సుదర్శన్,నాగరాజు గుప్త,వెంకటేశ్వర్లు, రేగళ్ల సతీష్ రెడ్డి,బిక్షపతి,మిట్టపల్లి విజయ్ గౌడ్, లక్కిడి బాల్ రెడ్డి,మామిడి పాపిరెడ్డి,గుండ్లపల్లి గౌరీ శంకర్ గౌడ్,మోతే వెంకట్ రెడ్డి,నాగేశ్వరరావు లతోపాటు బాలరాజ్ బాల్రెడ్డి,నిఖిల్ గౌడ్ బాబు,నీరుకొండ సతీష్ బాబు, హనుమంత్,డొంకన భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుకునూరుపల్లి మండల రెవెన్యూ కార్యాలయం ప్రారంభోత్సవం కు మంత్రి హరీష్ రావు రాక

సిద్దిపేట వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మంత్రి తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో ఏర్పడినటువంటి కుకునూరుపల్లి మండలం రెవెన్యూ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్నారు 28- 11- 2022 సోమవారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుందని తెరాస ఉమ్మడి కొండపాక మండలం అధ్యక్షులు నూనె కుమార్ తెలిపారు.

షష్టమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్.బి.నగర్ ఎంఎల్ఎ

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : హస్తినపురం డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం షష్టమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల.మధుసూదన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు జిట్టా రాజశేఖర్ రెడ్డి,సాగర్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్ డివిజన్ అధ్యక్షులు సత్యం చారి వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి రవీందర్ రెడ్డి మరియు సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గోదల రఘుమరెడ్డి ప్రధాన కార్యదర్శి ధర్మారెడ్డి కోశాధికారి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని సోదరి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపూర్ గ్రామ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి

రంగారెడ్డి వార్త మిర్రర్ : సంస్థ నారాయణపూర్ గ్రామానికి చెందిన సూరపల్లి రాజేశ్ సోదరి వంగరి లత అనే మహిళ ఈనెల 17వ తారీఖున మృతి చెందింది. ఆదివారం రోజు లత దశదినకర్మ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు , నారాయణపూర్ గ్రామ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పొట్ట జనార్ధన్ గౌడ్, బిజెపి నారాయణపూర్ మండల నాయకులు రాసాల వెంకటేష్, తడబోయిన శ్రీనివాస్, రంగారెడ్డి వార్త మిర్రర్ రిపోర్టర్లు ఏలే భాస్కర్, సంగిశెట్టి ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు

ఓటర్ల నమోదు కార్యక్రమంలో వివరాలు సేకరిస్తున్న కడ్తాల్ జడ్పీటీసి జార్పుల దశరత్ నాయక్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 27 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం వాసుదేవపూర్ లో ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమం పాల్గొని వివరాలు సేకరిస్తున్న కడ్తాల్ జడ్పీటీసి దశరత్ నాయక్ . 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి, ఓటర్లు పేర్లు తప్పులు ఉంటే, సరిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, జిల్లా రైతు సమానవ్య సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహా,లక్ష్మణ్ నాయక్, సుమన్ నాయక్,రామకృష్ణ,పత్యానాయక్,పాండు నాయక్, రవి నాయక్,సైదులు,రాజు నాయక్, చందర్, లడ్డు, శ్రీశైలం, శివ,కిషన్, తదితరులు పాల్గొన్నారు

ఎస్సై చల్లా రాజుకు ఆత్మీయ సన్మానం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల ఎస్సై చల్లా రాజు ను బీసీ సంక్షేమ సంఘం టేకుమట్ల మండల అధ్యక్షులు అచ్చ నిరంజన్ నేతృత్వంలో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు మోత్కూరి రాములు, తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంటిఎ సెల్ఫ్ డిఫెన్స్ ఫ్రీ కోచింగ్ సెంటర్ అకాడమీ కార్యక్రమంలో పాల్గొన్న 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం ఎంటిఎ సెల్ఫ్ డిఫెన్స్ ఫ్రీ కోచింగ్ అకాడమీ కార్యక్రమంలో పాల్గొన్న 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అనంతరం మాట్లాడుతూ ఎంటిఎ సెల్ఫ్ డిఫెన్స్ ఫ్రీ కోచింగ్ అకాడమీ నిర్వాహలను అభినందించారు, నిర్వాహకులు కార్పొరేటర్ రావుల శేషగిరి నీ సన్మానించారు, ఈ కార్యక్రమంలో నవాబ్, శ్రీనివాస్, రవికాంత్ , చందు,గోపాలకృష్ణ, ఇబ్రహీం, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ జిల్లా మహాసభలు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) నల్గొండ జిల్లా 5వ మహాసభలు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక నలగొండ రోడ్డులో గల ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లక్పతి నాయక్ ప్రాంగణంలో ఆదివారం మహాసభలు జరిగాయి. ఈ మహాసభలు రెండు రోజులపాటు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు ఈ మహాసభలో ఉపాధ్యాయ , విద్యారంగ సమస్యలపై చర్చిస్తామని తెలిపారు . ఈ మహాసభకు ఎర్ర సైదులు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, మాజీ శాసనసభ్యులు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాలలో అభివృద్ధిని చేస్తూ మన ఊరు మనబడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి రాష్ట్రంలో విద్యా రంగం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నదని, అందుకు ఒక బాధ్యత గల ఉపాధ్యాయ సంఘంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని ఈ మహాసభలో పాల్గొనే ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఏకపక్ష నిర్ణయాలతో, నిరసనకుశంగా పరిపాలిస్తే అనేక ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకు వస్తున్నదని, అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, విద్యారంగాన్ని కూడా ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ రంగంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న యుటిఎఫ్ సభ్యులు అధ్యయనం ద్వారా సమాజ మేలు కోసం కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలంటే కేవలం బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే పాఠశాలలని అపోహ కల్పించడం మంచిది కాదని, ప్రపంచ దేశాలలో విద్య ప్రభుత్వ ఆధీనంలో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట విద్యను అభ్యసిస్తారని కానీ దేశంలో ప్రైవేటు విద్యాసంస్థలలో ఉన్నవారే చదువుకునే అపోహ ఉన్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ,కేంద్ర ప్రభుత్వ తీసుకు వస్తున్న విద్యారంగా విధానాలు అనుసరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగా బలోపేతానికి పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శులు ఎం రాజశేఖర్ రెడ్డి, జి నాగమణి, బి అరుణ, బక్క శ్రీనివాస్ చారి, శేఖర్ రెడ్డి, మార్తాల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, చిన్న వెంకన్న, మధుసూదన్, వేదశ్రీ ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

గాజులరామారం 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో సమీర్ జన్మదిన వేడుకలు

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ యువ నాయకుడు సమీర్ జన్మదినం పురస్కరించుకొని 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు చింతల్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ లను కలసి ఆశీర్వాదం తీసుకొని కేక్ కట్ చేసిన సమీర్ కు ఈ ఇరువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మరియు రావుల శేషగిరి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉంగరి లత దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బిజెపి నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపూర్ గ్రామానికి చెందిన వంగరి విష్ణు సతీమణి వంగరి లత ఏక దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బిజెపి నేత ఉప్పల లింగస్వామి మాజీ సర్పంచ్ కొమిరెడ్డి నరసింహ వంగవీటి రఘు సంగిశెట్టి లక్ష్మీనారాయణ రుద్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

ప్రజల మన్నలను పొందిన సమరంకు ఘనంగా జన్మదిన వేడుకలు

తాజ్పూర్ టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండల ప్రజలకు సుపరిచితుడు ఇంటింటికి తిరుగుతూ ల్యాబ్ టెక్నీషియన్ పనులు చేసుకుంటూ పేషెంట్లను మంచి మనసుతో వాళ్లకు చేదోడు వాదోడుగా ఉంటూ వృత్తికి న్యాయం చేస్తున్న డాక్టర్ జూనియర్ సమరం జన్మదిన వేడుకల్ని టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు

రాజీవ్ మెమోరియల్ స్పోర్ట్స్ సెలబ్రేషన్ కి హాజరైన కాంగ్రెస్ మహిళా నాయకురాలు బానోతు జోష్న లాల్ సింగ్ నాయక్

క్కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 27 : క్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్లా జాన్, రాకేష్ ముదిరాజ్ , సాయి కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన రాజీవ్ మెమోరియల్ 16 వార్షికోత్సవ స్పోర్ట్స్ కార్యక్రమం చింతల్ హెచ్ఎంటి గ్రౌండ్స్ లో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి అతిథిగా కుత్బుల్లాపూర్ మహిళా నాయకురాలు జోష్న లాల్ సింగ్ నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుగుతున్న ఈ కార్యక్రమానికి అన్నివిధాలా ముందుండి ప్రోత్సహిస్తున్న కొంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ జోష్న శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు జోష్న లాల్ సింగ్ నాయక్, ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గారెడ్డి హాజరయ్యారు, క్రీడాపోటీల్లో పాల్గొంటున్న 130 బృందాలకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి పున్నారెడ్డి లవ కుమార్, సాయి, కిరణ్, నవీన్,వినీత్,రవి,ఉదయ్,ముత్తు, అనుప్,వినోద్ రెడ్డి, క్రీడాకారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 30 న కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట మహాధర్నా

చందంపేట నవంబర్ 27 వార్త మిర్రర్ : టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు పొడుభూములు, రైతు రుణమాఫీ, రైతుభీమా,ై ంతుబంధు బాధితులు, ధరని పోర్టల్ భాధి తులకు అండగా దేవరకొండ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 30న ఉదయం 10.30. కు ఐబీ బంగ్లా నుండి ఆర్డీవో కార్యా లయం ఎదుట ధర్నా కార్యక్రమం చేడతామని చందంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్ నాయక్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు, మండలాల ప్రజాప్రతినిధులు ఎంపీపీలు జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు,సింగల్ విండో ఛైర్మెన్ లు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు సభ్యులు.పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు సభ్యులు యూత్ కాంగ్రేస్,మహిళా కాంగ్రేస్, యన్ఎస్యుఐ,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సెల్,ఐఎన్టియూసి నాయకులు కార్యకర్తలు రైతుసోదరులు. తప్పనిసరిగా పెద్ద ఎత్తున కాంగ్రేస్ శ్రేణులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు..

లాకోజి మిన్న రావు ఆచారి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 27 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ లాకోజి మురళీకృష్ణ తండ్రి లాకోజి మిన్నరావు ఆచారి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, అనంతరం అనంతరం జరిగిన సంతాప సభలో కార్యక్రమంలో లాకోజి మిన్నరావు ఆచారి చిత్రపటానికి పూలమాల వయసు నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ అధ్యక్షులు మహ్మద్ రఫీ, నవాబ్, నారాయణ, మహేందర్ రెడ్డి, రావుల శేషగిరి యువసేన నాయకులు గడ్డమీది భరత్ కుమార్, శ్రీనివాస్, చందు, రవికాంత్, గోపాలకృష్ణ, మచ్చేందర్, రంజిత్, అచ్యుత్ ,రమణారెడ్డి, మరియు డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల మూడవ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : 1982 -85 సంవత్సరాలలో మిర్యాలగూడ పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసించిన పూర్వ విద్యార్థుల, కుటుంబ సమ్మేళనం ఆదివారం మిర్యాలగూడ తుంగపాడు లోని కే ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల కుటుంబ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి టిఆర్ఎస్ నాయకులు నాగార్జున చారి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో ఎన్నో అవరాధాలు ఎదురైన ఊహ తెలిసిన తరువాత ఏర్పడ్డ స్నేహబంధం జీవితాంతం మరచిపోలేనిదని పాత స్నేహితులంతా ఒకే చోట కలవడం చాలా సంతోషకరంగా ఉన్నదని అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కే వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ కుటుంబ సమేతంగా ఈ ఆత్మీయ సమ్మేళన నిర్వహించుకోవడం ఆనందంగా ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచు కంటి శ్రీనివాసు, చెరుపల్లి ప్రకాష్, రవి, తిప్పర్తి రవీందర్ రెడ్డి, నెక్కంటి రామకృష్ణ, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు.

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతి అలాగే జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ రెడ్డి ఆదేశాల అనుసారంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా నన్ను జక్కిడి చంద్రారెడ్డి నీ నాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు గ్రామ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పార్టీ బలోపేతానికి మా వంతుగా ఛాయాశక్తులతో పోరాడి పార్టీ అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి గుర్తించే విధంగా నిత్యం పనిచేస్తామని అన్నారు

చిన్నారి ఆరాధ్య పుట్టినరోజు వేడుకల్లో బిజెపి నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సూరపల్లి గణేష్ కూతురు ఆరాధ్య మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ నేత ఉప్పల లింగస్వామి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సురపల్లి గణేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

క్రీడ పోటీల్లో విజేతలుగా కస్తూర్భా పాఠశాల

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : యాదాద్రి జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ డిస్ట్రిక్ట్ లెవెల్ మీట్ ఎన్ఐడిజెఏం పోటీలలో కస్తూర్భా పాఠశాల విద్యార్థులు 10 నుండి 16 సంవత్సరాల లోపు బాలికలు షూట్ పుట్,రన్నింగ్,లాంగ్ జంప్ పోటీలలో పాల్గొని అత్యున్నత ప్రతిభను కనబరిచారు. గెలుపొందిన విద్యార్థులకు వారి యొక్క ప్రతిభను చూసి విజేతలుగా నిలిచి మోడల్స్ మెరిట్ సర్టిఫికెట్ అందించారు.ఉత్తమ ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో పాల్గొలని విద్యార్థులను అభినందించారు.

రైతులకు శుభవార్త డిసెంబర్ మొదటివారంలో రైతు బంధు

సంస్థాన్ సింగిల్ విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రైతులకు శుభవార్త రెండో పంట సాగుకు డిసెంబర్లో రైతుబంధు సహాయం అందజేస్తామని ప్రకటించారు డిసెంబర్ ఒకటి తర్వాత రైతుబంధు సహాయం నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేయగా ఆర్థిక శాఖ ఆమోదించిందని మీకు తెలియజేస్తున్నాను. రైతుబంధు కింద ఏడాదికి రెండుసార్లు 5000 చొప్పున 10000 రైతుల ఖాతాల్లో డిపాజిట్ చేస్తారని సింగిల్విడా చైర్మన్ జక్కడి జంగారెడ్డి తెలియజేశారు

టిఆర్ఎస్ నాయకులకు బీజేపీ కార్పొరేటర్ సలహా

సరూర్ నగర్, వార్త మిర్రర్, నవంబర్ 27: టిఆర్ఎస్ పార్టీ నాయకులకు సరూర్నగర్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఒక సూచన చేశారు. ఆమె మాట్లాడుతూ టీఆర్ఎస్ నాయకులు పొద్దున లేచింది మొదలు అదేపనిగా నరేంద్ర మోడీని, బిజెపి పార్టీని విమర్శించకుండా... కొంత సమయం కేటాయించి మన్ కీ బాత్ కార్యక్రమం చూడాలని సలహా ఇచ్చారు.దానిలో నరేంద్ర మోడీ దేశానికి ఏం చేస్తున్నారో తెలుస్తుంది అన్నారు.అంతేకాకుండా మీలో కూడా దేశానికి మంచి చేయాల ఆలోచన వస్తుందన్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సూర్యపేట జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ నవంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్ నందు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆదివారం హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి సైన్స్ సంబరాలు హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించడం శుభ పరిణామమని ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు జన విజ్ఞాన వేదిక నిర్వహించాలని కోరుకుంటున్నాను అన్నారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలలో భారత దేశ ప్రజలు ఉన్నత స్థాయిలో ఉన్నారని ఉన్నత ఉద్యోగాలలో ఉంటూ సేవలు అందిస్తున్నారని మార్కుల కోసం చదువులు ఉండవద్దని చదువుకు మార్కులు ప్రామాన్యం కాదని విద్యను సైన్స్ పరంగా అభ్యసించినప్పుడు ఉన్నత స్థాయికి ఎదగవచ్చునని తెలియజేశారు. విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులో ప్రావీణ్యం పొందేందుకు చదవడం వినడం అర్థం చేసుకోవడంతో పాటు దానిపై చర్చ జరపాలని అలా జరిపినప్పుడు నూతన వరవడితో భవిష్యత్ తరాలకు బాటలు వేయవచ్చునున్నారు అనంతరం జిల్లా స్థాయి చెకుముకి ప్రశ్న పత్రాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి విడుదల చేశారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి వైస్ చైర్మన్ నాగేశ్వరరావు మరియు ముఖ్య అతిథులు డాక్టర్ అందే సత్యం జ్ఞాన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జి రమేష్ బాబు రాష్ట్ర కార్యదర్శి జాఫర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ ఆంజనేయులు హుజూర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కలకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు అనంతరం జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన ప్రైవేట్ పాఠశాల విభాగంలో సిటీ హై స్కూల్ సూర్యాపేట, ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలవరం అనంతగిరి మండలం, ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో టీఎస్ మోడల్ స్కూల్ ఇమామ్పేట్ సూర్యపేట వారు గెలుపొందారు వీరు ఈరోజు జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది డిసెంబర్ 9 10 11 సిరిసిల్లలో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలలో పాల్గొంటారని జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా వారు తెలియజేశారు.

జర్నలిజంలోకి అడుగుపెడితే ప్రాణాలు పోయే దాకా వదలరు

ఉప్పర్ షేర్వానీ-అందరు పరేషాని

భవిష్యతంతా డిజిటల్ మయం.. జర్నలిస్టులు తమ నైపుణ్యం పెంచుకోవాలి

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్27: జర్నలిస్టులు సమాజంలోని పీడిత ప్రజల తరపున నినదించే గొంతుకలని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ వ్యాఖ్యానించారు. జీవితంలో ఒక్కసారి పెన్ను పట్టిన పాత్రికేయుడు ప్రాణం పోయేదాకా దాన్ని వదల బోడని ఆయన తెలిపారు.దేశం అత్యంత సంక్లిష్ట, సంక్షుభిత పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో మీడియా ప్రతిపక్ష పాత్రను పోషించాల్సిన అవసముందని ఆయన నొక్కి చెప్పారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర రెండో మహాసభను ఆదివారం హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లిలో ఆర్టీసీ కళాభవన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సుందరయ్య పార్కు నుంచి కళాభవన్ వరకు పాత్రికేయులు భారీ ప్రదర్శన నిర్వహించారు.వర్ధిల్లాలి జర్నలిస్టుల ఐక్యత, పరిష్కరించాలి.జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.జిందాబాద్ టీడబ్ల్యూజేఎఫ్. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు.ఇండ్ల స్థలాల నివ్వాలి. తదితర నినాదాలతో ర్యాలీ ఆసాంతం వారు హెూరెత్తించారు.ప్రదర్శన కళాభవన్ కు చేరుకున్న అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఫెడరేషన్ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో శ్రీనివాసగౌడ్ ముఖ్య వక్తగా మాట్లాడుతూ జర్నలిస్టు అనేవాడు ఒక వ్యక్తి కాదనీ, అతడు ఒక సమూహ శక్తి అని తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని విశ్వవ్యాప్తం చేయటంలో వారు క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సమాజాన్ని మార్చేందుకు, ప్రజలకు సేవలకు చేసేందుకోస మంటూ అనేక మంది జర్నలిజాన్నే తమ కేరీర్ గా ఎంచుకుంటున్నారని వివరించారు. అయితే ఆ విధంగా ఎంచుకుని ఈ వృత్తిలోకి వస్తున్న స్థానిక,మండల,జిల్లా విలేకర్లు,కేంద్ర కార్యాలయాల్లో పనిచేసే సీనియర్ జర్నలిస్టుల జీవితాలు,వారి జీవన ప్రమాణాలు చాలా దారుణంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పరిస్థితి"ఊపర్ శేర్వానీ-అందర్ పరేషానీ"అన్నట్టుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో కడివెడు పాలల్లో ఒక్క బొట్టు విషం చుక్క పడ్డట్టు కొంత మంది బ్లాక్ మెయిలింగ్కు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ఎల్లో జర్నలిజం వల్ల సమాజానికి మంచి జరక్కపోగా కీడు జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి రుగ్మతల నుంచి జర్నలిస్టులు, మీడియా రంగం బయటపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహాసభకు వక్తగా హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా పోరాడి బలైన ఆనాటి జర్నలిస్టు షోయబుల్లాఖాన్ వారసులుగా సమస్యలపై పోరాడాలని పాత్రికేయులకు పిలుపునిచ్చారు. వార్తను రాయటం, వక్రీకరించటంతోపాటు ఇప్పుడు వార్తలు,కథనాలను ఉత్పత్తి చేయటం ఇప్పుడు రివాజుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు విషయం చుట్టూ మీడియా తిరిగేది.. ఇప్పుడు మీడియా చుట్టూ విషయం తిరుగుతుండటం శోచనీయమన్నారు.కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో పత్రికలు, ఛానెళ్లు నడుస్తున్న నేటి తరుణంలో భవిష్యత్తులో జర్నలిస్టుల పరిస్థితి ఇప్పుడున్న దానికంటే మరింత ప్రమాదకరంగా మారే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్బంధం,అణచివేత పెరగనుందని వివరించారు. ఈ క్రమంలో జర్నలిస్టులు మరింత సంఘటితమై తమ హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.వారికి సీపీఐ (ఎం) అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ప్రజలే కేంద్రంగా వారి జీవితాలే కథాంశాలుగా వార్తలు రాయాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక మాధ్యమాల విస్తరించిన నేపథ్యంలో నేటి జర్నలిస్టులు తమ వృత్తి నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ సూచించారు.లేదంటే వారి మనుగడే ప్రశ్నార్థకమవుతుందని తెలిపారు. కోవిడ్ అనంతరం డిజిటల్ మీడియా శరవేగంగా దూసుకుపోతున్న తరుణంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలు ప్రజలపై ప్రభావం చూపలేకపోతున్నాయని వివరించారు. కాలక్రమంలో అవి అంతర్ధానమై పోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని వ్యాఖ్యానించారు.అందువల్ల జర్నలిస్టులు తమ హక్కుల సాధనతోపాటు డిజిటల్ మీడియాకు సరిపడా నైపుణ్యాలను, సామర్థ్యాలను అందింపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు వి. హన్మంతరావు,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. వెంకట్రావు,జి.ఆంజనేయులు, ఎన్ఎఫ్ డబ్ల్యూజే నేత శాంతకుమారి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ తిరుమలగిరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య కార్యకలాపాలపై నివేదికనిచ్చారు.ఇటీవల మరణించిన పలువురు జర్నలిస్టులు, ఇతర రంగాల ప్రముఖులకు సంతాపం తెలుపుతూ మధుకర్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.వివిధ పత్రికల్లోని పలువురు జర్నలిస్టులకు ఈ సందర్భంగా సన్మానం చేశారు

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఘనంగా సన్మానం

బుడుగ జంగాల అధ్యక్షుడు పస్తం గంగారాములు

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని జై శ్రీ గార్డెన్ లో మున్సిపాలిటీ పురపాలక వార్డు కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మునుగోడు ఎమ్మెల్యేను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కలిసి బుడుగ జంగాల దళిత బంధు పథకాన్ని వర్తింపచేయాలని ఎమ్మెల్యే కోరారు, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు పస్తం గంగ రాములు ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యేను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కళ్లెం నరసింహ కళ్లెం కిష్టయ్య కళ్లెం లింగస్వామి ఇప్ప రామస్వామి తూర్పాటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

కోళ్ల వ్యర్థ పదార్థాల పట్టివేత

చిట్యాల వార్త మిర్రర్: కోళ్ల వ్యర్థాల దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. హైదరాబాదు నుండి ఆంధ్రప్రదేశ్ లోని పరిసర ప్రాంతాలకు కోళ్ల వ్యర్థాల రవాణా కొనసాగుతూనే ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండా హయత్ నగర్ మండలం ఇంజాపూర్, చాంద్రాయణగుట్ట నుండి బొలెరో వాహనం ఏపి 37 TG 0303, డీసీఎం ఏపీ 39 యూ జె 1282 నెంబర్ గల వాహనాలలో అక్రమంగా కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్నారనే సమాచారంతో చిట్యాల పోలీసులు అట్టి వాహనాలను ఆపి తనిఖీ చేయగా కుళ్ళిపోయిన కోళ్ల వ్యర్థాలు దుర్వాసన వస్తుండడంతో రెండు వాహనాల డ్రైవర్లను అదుపులోకి తీసుకొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రెండు వాహనాల డ్రైవర్ల ని వివరాలు అడగగా మా ఓనర్లు మధు, రామకృష్ణ ఆదేశాలతో హైదరాబాద్ చాంద్రాయణగుట్ట, హయత్ నగర్ మండలం ఇంజాపూర్ పరిసర ప్రాంతాలలో చికెన్ సెంటర్ ల నుండి వ్యర్థాలను తక్కువ రేటుకు సేకరించి ప్రాంతంలోని ఏలూరు లోని చేపల చెరువులలో చేపలకు ఆహారంగా వేయడానికి తీసుకెళ్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లాకు వెళ్లిన తర్వాత పరిసర ప్రాంత చేపల చెరువుల వారికి ఎక్కువ ధరకు అమ్ముతారని తెలిపారు. ఎస్సై ధర్మ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న రెండు వాహనాలను చేసామని డీసీఎం వాహనాల డ్రైవర్లు పాటూరి మణికంఠ ఏలూరు జిల్లా, అలిగి ముసలయ్య కృష్ణాజిల్లా చెందిన వారుగా, టాటా యోధ వాహన డ్రైవర్లు చెన్నప్పగూడెం వినోద్ కుమార్ ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా, కర్నాటి సైదులు ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా కి చెందినవారుగా గుర్తించామని తెలిపారు. అనుమతులు లేకుండా ఇలాంటి అక్రమ రవాణాలను సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వీరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

గాంధీపార్కు అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

చెరువు అలుగు నీరు వెళ్లేవిధంగా డ్రైనేజీ నిర్మించాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన తాడూరి శిరీష

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్క్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని 12వ వార్డ్ కౌన్సిలర్ తాడూరు శిరీష పరమేష్ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. చౌటుప్పల్ ఊర చెరువు అలుగునీరు వెళ్ళుటకు ప్రత్యేక డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా గాంధీ పార్కులో ఎలాంటి అభివృద్ధి జరగక పందుల స్వైర విహారంతో చుట్టుపక్కల ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. చౌటుప్పల్ చెరువు నిండినప్పుడు అలుగునీరు మరియు ఊటనీరు గాంధీ పార్క్ లో చేరి పరిసర ప్రాంత ప్రజల ఇండ్లలో కూడా నీరు చేరి సుమారు ఐదు రోజుల వరకు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. గాంధీ పార్క్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రత్యేక డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరడం జరిగిందని తెలిపారు.

సిరులకు కేరాఫ్.. సెరికల్చర్!

షెడ్‌లు నిర్మించుకోవాల్సి ఉంటుంది.

నిన్న మొన్నటిదాకా.. 'వ్యవసాయం' అంటే వరి లేదా పత్తి అన్నట్లే ఉండేది. కానీ, ప్రస్తుతం పరిస్థితి మారుతున్నది. సంప్రదాయ సాగుతోపాటు.. లాభదాయకమైన పంటలపై కర్షకుల 'పట్టు' పెరుగుతున్నది. ఈ క్రమంలో 'సెరికల్చర్'.. సిరులకు కేరాఫ్‌గా నిలుస్తున్నది. నెలనెలా ఆదాయాన్ని అందిస్తూ.. రైతును రాజుగా మారుస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సాహంతో రైతులు లాభదాయకమైన పంటలపై దృష్టి పెడుతున్నారు. సంప్రదాయానికి భిన్నంగా.. వ్యవసాయంలోనూ నెల నెలా ఆదాయం వచ్చేలా చూసుకుంటున్నారు. ఈ క్రమంలో మంత్రి హరీశ్‌రావు ప్రోత్సాహంతో సిద్దిపేట జిల్లా రైతులు 'పట్టుసాగు'లో రాణిస్తున్నారు. 17 మండలాల్లో వెయ్యి ఎకరాల్లో పట్టు సాగు చేస్తున్నారు. మరోవైపు పట్టు పరిశ్రమ కూడా సబ్సిడీలతో రైతులను ప్రోత్సహిస్తున్నది. ఓసీ, బీసీలకు 50 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 65 శాతం వరకూ సబ్సిడీలు, రుణాలు అందిస్తున్నది. వీటిని సద్వినియోగం చేసుకుంటున్న రైతులు.. పట్టుసాగుతో అధిక లాభాలు పొందుతున్నారు. రాష్ట్రంలోనే పట్టు సాగులో సిద్దిపేట జిల్లా ముందంజలో ఉన్నదని సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఏడాదికి పది పంటలు

పట్టు పురుగుల పంటకాలం నెల రోజుల్లోనే పూర్తవుతుంది. ఈ లెక్కన ఏడాదికి తొమ్మిది నుంచి పది పంటలు తీసే అవకాశం ఉన్నది. సిద్దిపేట జిల్లాకు చెందిన రైతులు బెంగళూరు నుంచి పట్టుగుడ్లను తెప్పిస్తున్నారు. ఇందుకోసం వంద గుడ్లకు రూ. 800తో కొనుగోలు చేస్తున్నారు. ఈ పట్టుగుడ్లను నల్లని బట్ట లేదా పేపర్ చట్రాలలో పొదిగేస్తారు. ఒక్కో గుడ్డు నుంచి 500లకు పైగా పిల్లలు బయటికి వస్తాయి. ఈ పురుగులను పెంచడానికి ప్రత్యేకంగా

మేతగా మల్బరీ ఆకు

మొత్తం ఐదు దశల్లో పట్టు పురుగుల పెంపకం కొనసాగుతుంది. వీటికి మల్బరీ ఆకులను మేతగా వేస్తారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి పట్టు పురుగు నిద్రలోకి వెళ్తుంది. ఈ సమయంలో పాత చర్మం పోయి కొత్త చర్మం వస్తుంది. పురుగు పెరిగే కొద్దీ మేతను ఎక్కువగా తీసుకుంటుంది. చివరి దశలో రోజుకు రెండుసార్లు మేత వేయాల్సి ఉంటుంది. నాలుగో దశ తర్వాత కండెకు వస్తుంది. మొత్తంగా పట్టు పురుగుల పంటకాలం 21 రోజుల నుంచి 25 రోజుల్లో పూర్తవుతుంది. కండెకు వచ్చిన పురుగును వేరుచేసి, మార్కెట్‌కు తరలిస్తారు. ప్రస్తుతం కిలోకు రూ. 700 నుంచి రూ.750 వరకు ధర పలుకుతున్నది. ఒక రైతు 250 గుడ్లతో పట్టు పురుగుల పెంపకం చేపడితే.. రూ.లక్షకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది. పెట్టుబడి ఖర్చులు రూ. 10 వేలు తీసేసినా.. రూ. 90 వేల దాకా మిగులుతుంది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం

పట్టు పురుగులు పెంచుతున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తున్నది. షెడ్ నిర్మాణానికి, మొక్కలు నాటడానికి, ఇతర పరికరాలు సమకూర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఓసీ, బీసీలకు 50 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 65 శాతం సబ్సిడీని అందిస్తున్నది. యూనిట్ ధర రూ.4 లక్షలు ఉండగా, ఇందులో 50 శాతం సబ్సిడీ ఉంటుంది. రెండు ఎకరాలలో మొక్కలు నాటడానికి రూ. 25,000, రేరింగ్ షెడ్ నిర్మాణానికి రూ. 2,00,00 ప్రభుత్వం నుంచి సబ్సిడీగా వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు మొక్కలు నాటడానికి రూ.32,500, రేరింగ్ షెడ్ నిర్మాణానికి 2,60,00 అందిస్తున్నది. ఉపాధిహామీ పథకంలో మొక్కలు నాటడానికి ఒక్కో రైతుకు కూలీలకుగాను రూ.36,508, రేరింగ్ షెడ్ నిర్మాణానికి రూ.4,580 ఇస్తున్నది. మెటీరియల్ పేమెంట్ కింద మొక్కలు నాటడానికి రూ. 3,270, రేరింగ్ షెడ్ నిర్మాణానికి రూ.88,845 అందిస్తున్నది. అంటే ఒక్క రైతుకు మొత్తంగా పట్టు పరిశ్రమ శాఖ నుంచి ఓసీ, బీసీలకు రూ.2,25,000, ఉపాధిహామీ నుంచి రూ.1,32,843.. మొత్తంగా రూ.3,57,843 అందుతున్నది. ఎస్సీ, ఎస్టీలకు పట్టుపరిశ్రమ శాఖ నుంచి రూ. 2,92,500, ఉపాధిహామీ నుంచి రూ. 1,32,843.. మొత్తంగా రూ. 4,25,343 సబ్సిడీల రూపంలో అందుతున్నది.

అల్లం వ్యాపారంలో ఆదర్శం!

వారంతా వ్యవసాయదారులు. స్వయం సహాయక సంఘా(ఎస్‌హెచ్‌జీ)ల్లో సభ్యులుగా చేరారు. వ్యాపారంపై దృష్టి పెట్టారు. గ్రామైక్య సంఘం(వీవో) నుంచి రూ.లక్ష రుణం పొంది, అల్లం పేస్ట్ తయారీ వ్యాపారం ప్రారంభించారు. మొదట్లో తమ వాడలోని ఇండ్లకు, ఆ తర్వాత ఊర్లోనే తమ అల్లం పేస్ట్‌ను అందుబాటులోకి తెచ్చారు. క్రమంగా మండలం, జిల్లా దాటి.. రాష్ట్రవ్యాప్తంగా తమ వ్యాపారాన్ని విస్తరించారు. దుకాణాలు, హోటళ్లు, ఫంక్షన్లకూ హోల్‌సేల్‌గా అల్లం పేస్ట్‌ను సరఫరా చేస్తూ, మంచి లాభాలను పొందుతున్నారు. స్వశక్తితో ఇతర మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వరంగల్ జిల్లా నల్లబెల్లి కుటీర పరిశ్రమ నిర్వాహకులు.

నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన కొందరు స్వయం సహాయక సంఘాల సభ్యులకు అల్లం వ్యాపారం చేయాలనే ఆలోచన వచ్చింది. ఈ నేపథ్యంలో ఐదు సంఘాల నుంచి 11 మంది సభ్యులు కలిసి, కొంత పెట్టుబడి సమకూర్చుకున్నారు. 'నల్లబెల్లి కుటీర పరిశ్రమ' పేరుతో ప్రత్యేకంగా ఒక సంఘాన్ని స్థాపించారు. గుండ్లపహాడ్ గ్రామంలో ఒక గదిని అద్దెకు తీసుకుని అల్లం వ్యాపారం ప్రారంభించారు. మొదట వరంగల్ నగరంలోని హోల్‌సేల్ దుకాణాల నుంచి అల్లం కొనుగోలు చేసి అమ్మారు. ఆ తర్వాత అల్లం పేస్ట్ తయారుచేస్తే మంచి లాభాలు వస్తాయని గుర్తించారు. అనుకున్నదే తడవుగా ఏడాది క్రితం గ్రామంలోని వీవో నుంచి రూ.లక్ష రుణం తీసుకున్నారు. అల్లం పేస్ట్ తయారీ కోసం యంత్రాన్ని కొనుగోలు చేశారు. దానిని గ్రామంలోని తమ అద్దె గదిలో ఏర్పాటు చేసి అల్లం పేస్ట్ తయారీ ప్రారంభించారు. మొదట్లో అల్లం పేస్ట్‌ను పావుకిలో, అరకిలో, కిలో చొప్పున డబ్బాల్లో ప్యాక్ చేసి తమ వాడలోని ఇండ్లకు సరఫరా చేసేవారు. ఆ తర్వాత గ్రామంలోని ఇతర ఇండ్లకూ చేరవేశారు. నాణ్యత బాగుండటంతో వీరి అల్లం పేస్ట్‌కు చుట్టు పక్కల గ్రామాల నుంచీ ఆర్డర్లు రావడం మొదలైంది.

విస్తరిస్తున్న వ్యాపారం

అల్లం పేస్ట్ తయారు, అమ్మకం ద్వారా ఆశించిన ఫలితాలు రావడంతో 'నల్లబెల్లి కుటీర పరిశ్రమ' రోజురోజుకూ విస్తరిస్తున్నది. క్రమంగా నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని

మండలాలు, ఆ తర్వాత వరంగల్ జిల్లాలోని ఇతర మండలాలకూ అల్లం పేస్ట్ సరఫరా కావడం మొదలైంది. ఇప్పుడు ములుగు, మహబూబాబాద్, హనుమకొండ జిల్లాలకూ 'నల్లబెల్లి' అల్లం పేస్ట్ చేరుతున్నది. చిన్న చిన్న దుకాణాలు మొదలుకుని హోల్‌సేల్ షాపుల వరకూ ఆర్డర్‌పై తయారు చేసి పంపిస్తున్నారు నల్లబెల్లి మహిళలు. పావు కిలో, అర కిలో నుంచి కిలో, రెండు కిలోలు, ఐదు కిలోల లెక్కన డబ్బాల్లో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. ఆర్డర్లు పెరుగుతుండటంతో ఇప్పుడు ఎక్కువగా హోల్‌సేల్‌గానే అమ్మకాలు చేపడుతున్నారు.

వ్యవసాయం చేస్తూనే..

ఈ పరిశ్రమలోని 11 మంది మహిళలు ఓవైపు వ్యవసాయం చేస్తూనే, మరో వైపు వ్యాపారాన్నీ నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం అల్లం పేస్ట్ తయారీకి, మధ్యాహ్నమంతా వ్యవసాయ పనుల కోసం సమయం కేటాయిస్తున్నారు. ప్రస్తుతం నల్లబెల్లి కుటీర పరిశ్రమకు అధ్యక్షురాలిగా దురిశెట్టి లక్ష్మి, కార్యదర్శిగా కొండోజు కళమ్మ, కోశాధికారిగా బొంత సంధ్య వ్యవహరిస్తున్నారు. వీరిలో సంధ్య పరిశ్రమ ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారు.

'దానిమ్మ'పై దాడి!

ప్రస్తుతం పండ్లతోటల్లో ఎక్కువ లాభాలను అందిస్తున్నది దానిమ్మ పంట. అయితే, ఎండు తెగులుతో ఈ పంటకు తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది. మొక్కలను పూర్తిగా నిర్వీర్యం చేసే ఈ తెగులు.. పండ్లతోటల రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. భూమిలో ఉండే శిలీంధ్రాల ద్వారా దానిమ్మ తోటల్లో 'ఎండు తెగులు' వ్యాపిస్తుంది. మొక్కల వేర్లను ఆశించే నులిపురుగులు, వేర్లు, కొమ్మలపై రంధ్రాలు చేసే రంపపుపొట్టు పురుగులు చేసే రంధ్రాల ద్వారా.. శిలీంధ్రాలు మొక్కలోకి ప్రవేశిస్తాయి. ఫలితంగా మొక్కల ఆకులు పసుపురంగులోకి మారి, వాడినట్లుగా కనిపిస్తాయి. క్రమంగా గోధుమ రంగులోకి మారి.. ఎండి రాలిపోతాయి. తెగులు వ్యాపించిన మొదట్లో మొక్కలు బలహీనంగా మారి, క్రమేపి ఆకులు రాలిపోతూ ఉంటాయి. కొన్ని వారాల్లోనే మొక్క పూర్తిగా ఎండిపోయి, చనిపోతుంది.

నివారణ చర్యలు : దానిమ్మ తోట వేయాలనుకునే రైతులు.. నాణ్యమైన, ఆరోగ్యమైన మొక్కలనే నాటుకోవాలి. ఇందుకోసం పేరొందిన నర్సరీల నుంచి మాత్రమే మొక్కలను కొనుగోలు చేయాలి. నాణ్యత కోసం ధరలో రాజీ పడొద్దు. మొక్కలు నాటే ముందు చేనులో పశువుల ఎరువుతోపాటు ఎకరానికి ఒక కిలో ట్రైకోడెర్మా విరిడి లేదా సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్ జీవ శిలీంధ్రనాశనిని కలిపి, పొలమంతా చల్లి కలియదున్నాలి. దీనివల్ల ఎండుతెగులును కలిగించే శిలీంధ్రాన్ని నాశనం చేయవచ్చు. మొక్కలు మరీ దగ్గర దగ్గర కాకుండా.. మొక్క మొక్కకూ కనీసం 10 నుంచి 12 అడుగుల దూరం ఉండేలా నాటుకోవాలి. గుంతలు నింపేటప్పుడు ప్రతి గుంతకూ 500 గ్రా. వేపపిండి కలిపి వేయడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. మొక్కలు నాటేముందు ప్రతి గుంతలో 100 గ్రా. బ్లీచింగ్ పొడి చల్లుకోవాలి. మొక్కలు నాటిన తర్వాత.. లీటర్ నీటిలో 25 గ్రా. బ్లీచింగ్ పౌడర్ లేదా 2 గ్రా. బావిస్టిన్‌తోపాటు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని మొక్కల పాదుల్లోని మట్టి తడిసేలా పోయాలి. అంతరపంటగా బంతిపూలను సాగుచేస్తే.. దానిమ్మ చెట్లకు నులిపురుగుల బెడద తగ్గుతుంది.

చిట్యాల నుండి నల్లగొండ బహిరంగ సభకు తరలి వెళ్ళిన రైతు సంఘం ప్రతినిధులు

చిట్యాల వార్తా మిర్రర్: నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిపే రైతు సంఘం బహిరంగ సభ కు చిట్యాల మండలం నుండి బయలు దేరిన రైతు సంఘం ప్రతినిధులకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఆదివారం నాడు చిట్యాల పట్టణ కేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాలలోని రైతులు బహిరంగ సభ కు పెద్దయెత్తున తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిపే రైతు సంఘం రాష్ట్ర మహాసభల్లో రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించే అవకాశం ఉందని అన్నారు. మహాసభ లు జయప్రధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, వివిధ ప్రజా సంఘాల నాయకులు గుడిసె లక్ష్మి నారాయణ, అక్కనపల్లి నాగయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, అవిశెట్టి నర్సింహ, జిట్ట స్వామి, మేడి సుగుణమ్మ, కందుల అనిత,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారున్ని ఆశీర్వదించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్తా మిర్రర్ నవంబర్ 27 : తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో మీసాల మహేష్ ప్రజా సాక్షి రిపోర్టర్ కుమారుడి డోలారోహణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని కుమారుని అశీర్వదించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి దాసన్న నరసింహ సంపత్ తదితరులు పాల్గొన్నారు

బూత్ ల వారిగా ఓట్లను సవరణ చేయాలి: ముత్యాల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: ఒక వార్డులో ఉన్న ఓటర్లను ఒకే బూత్ లో ఉండేలాగా ఓటర్ లిస్టును సవరణ చేయాలని చౌటుప్పల్ టిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ ఎమ్మార్వో ని కలిసి ఓటర్ లిస్టుని సవరణ చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో విలీన గ్రామాలను కలుపుకొని 20 వార్డులుగా విభజించడం జరిగిందని, 20 బూతులుగా వార్డు కౌన్సిలర్ ఎన్నికలు జరిగాయని కానీ అసెంబ్లీ ఎన్నికల్లో వార్డులు, బూతులు వేరుగా ఓటర్లను విభజించారని తెలిపారు. ఒక వార్డులో ఉన్న ఓటర్లు ఒకే బూతులో ఉండే విధంగా ఓటర్ లిస్ట్ ని సవరణ చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.

గౌరేడ్డీపల్లి గ్రామంలో బీఎస్పీ పార్టీ గ్రామ ఎన్నిక

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 27/11 : తెలకపల్లి మండలం గౌరెడ్డిపల్లి గ్రామంలో తెలకపల్లి బీఎస్పీ మండల అధ్యక్షులు రెడ్డపాకుల శివశంకర్, మండల కోశాధికారి బాలనాగయ్య,మొగులయ్య ఆధ్వర్యంలో గౌరెడ్డిపల్లి బీఎస్పీ పార్టీ గ్రామ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ సారధ్యంలో బహుజన సమాజ్ పార్టీ 2023 ఎన్నికల్లో అధికారంలోకి రాబోతుందని, అందుకు ప్రతి బహుజనుడు కృషి చేయాలని కోరారు. అనంతరం గౌరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడిగా పి బాలు, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా జి వెంకటేష్, కార్యదర్శిగా శ్రీకాంత్, కుమార్, సలహాదారుడిగా ఈశ్వర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.లి

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038